ఆంధ్రా సేఫ్ కంపెనీ
విజయవాడ-1
బ్రాంచీలు
ఏలూరు రోడ్ — విజయవాడ-2
మెయిన్ రోడ్ • చీరాల.
ఇనుప పెట్టెలు, ఉక్కు తీరువాలు, ఆఫీసు ఫర్నిచరు, మొదలగునవి... అనేక సంవత్సరములనుభవంతో తయారు చేసి ఇవ్వబడును.
నేడే సంప్రదించండి!

30187

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 282

కె. వోర్ గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

శుక్రవారం 17-1-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 7 నయాపైసలు



ముఖ్యమంత్రిగా మరో రెండేళ్లపాటు వుండకతప్పదని శ్రీసంజీవరెడ్డి

విలేఖరుల గోష్ఠిలో ప్రకటన

రాష్ట్రంలో ఏకీభావసాధనకు సహాయపడుతుందనిపిస్తే ఒకరిద్దరు కొత్తమంత్రుల నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 16:

"కాంగ్రెసు సేవకుడుగా ఏపనిచేయడానికైనా నేను సంసిద్ధమే. ఆంధ్రప్రదేశ్‌లో మరికొన్ని సంవత్సరాలు వుండటం మంచిది, అవసరం కూడా. కనీసం మరో రెండు సంవత్సరాలపాటు ఇక్కడ రాష్ట్రంలోనే వుండదలచాను" అని ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి ఒక ప్రశ్నకు సమాధానముఇస్తూ చెప్పారు.

నేతాజీ సుభాష్‌చంద్రబోసు 67 వ జన్మదినోత్సవసందర్భంలో ఆయన స్మృత్యర్థం తంతితపాలాశాఖ జనవరి 23 న 55 న.పై. తపాలాబిళ్ళలను వెలువరిస్తున్నది. ఇది దాని సమూనా. 'చలో ఢిల్లీ' అంటూ జాతికి నేతాజీఇచ్చిన పిలుపును ఇది చిత్రిస్తుంది. ఇదిగాక 15 న.పై. తపాలాబిళ్ళ కూడా ముద్రిస్తున్నది. ఇది నేతాజీ చిత్రాన్ని ఐ, ఎన్. ఎ. గుర్తుతోనూ కలిగివున్నది.

"కాంగ్రెసు వాదులలో బలమునకు ఐకమత్యమునకు తోడ్పడే ఎడల ఒకరిద్దరిని మంత్రులను చేర్చుకొని మంత్రివర్గమును విస్తృతముచేయుటకు తమకు అభ్యంతరములేదని" వర్యటనసందర్భ తిరిగి వచ్చిన తరువాత గ్రీన్‌లాండ్సులో పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

వల్లంరాజుగారు చనిపోయి నప్పటినుండి ఈ వ్యవహారము అలాగే వుండనీ, మంత్రి వర్గమును విస్తృతము చేయదలచుకున్నప్పుడు పార్లమెంటరీ బోర్డును సంప్రదించవలసి వుందని, కొత్త పార్లమెంటరీ బోర్డును కాంగ్రెసు కార్యవర్గము ఇంకా ఏర్పాటు చేయవలసివుందని ఆయనఅన్నారు.

"మంత్రివర్గ విస్తరణవల్ల కాంగ్రెసు బలపడి ఐకమత్యము చేకూరేఎడల తప్పకుండా అవలంబిస్తాను" అని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

రేపుఉదయం ఢిల్లీలో బయలుదేరి ఢిల్లీ వెడుతున్నట్లు అక్కడ కొద్దిరోజులు వుంటానని ముఖ్యమంత్రి తెలిపారు. నూతన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజు నాడార్ గైడురోజులు ఢిల్లీలో వుండనలసిందిగా కోరినట్లు అందుకు తాము అంగీకరించినట్లు చెప్పారు.

భువనేశ్వర్‌లో కాంగ్రెస్ మహాసభలను నిర్వహించినతీరును ముఖ్యమంత్రి ప్రశంసించి ప్రతినిధులకు ఇబ్బందులు చక్కటి ఏర్పాట్లు చేసినందుకు అప్పగించిన వారిని అభినందించారు.

"ప్రజాస్వామ్యము - సామ్యవాదము" పరుగు సంబంధించిన సిద్ధాంతతిర్మానములను స్పష్టము చేసి ఈ సమావేశము చరిత్రాత్మక మైనదనీ, ఆర్థిక అసమానతను తొలగించవలసిన అవసరాన్ని ఈ మహాసభ నిస్కర్షగా చెప్పింది. భారతము కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతము అవుటవల్ల ప్రమాదము వస్తుందానికి తెలియకపోయినప్పుడు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు భువనేశ్వర్ తీర్మానము అమలు ఏప్రిల్‌నుండి ప్రారంభమగవచ్చును. ఒక నెల్రోజులపాటు సి. సి. సి. సంస్థ ఎన్నికల్లో నిమగ్నము అయివుంటుంది. ఫిబ్రవరి 20 లోగా ఎన్నికలను పూర్తి చేయవలసివుంది. ఫిబ్రవరి నెలాఖరు వారమునుండి బడ్జెట్ సమావేశము ప్రారంభమగా నున్నందున ఎన్నికలు ఆలోగా పూర్తిగావాలి పి. సి. సి. కార్యవర్గము రేపు ఇక్కడ సమావేశమై సంస్థ ఎన్నికలకు కార్యక్రమమును నిశ్చయము చేయగలదు. కొత్త రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ యం. వి. కృష్ణస్వరూపా. సమావేశానికి హాజరవుతారు." అని ముఖ్యమంత్రి చెప్పారు.

సెప్టెంబరులోగాని అక్టోబరులోగాని అఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశమును ఆంధ్రలో జరుపవలసిందిగా ఆహ్వానించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. కాంగ్రెసు లధిష్ఠానవర్గము ఆమోదించే ఎడల సమావేశము ఆంధ్రలోని ఏదోఒక పట్టణములో జరుగగలదని అన్నారు.

తాము కేంద్రానికి పంపిన అవకాశాలను సంబంధించిన ప్రశ్నకు సమాధానము ఇస్తూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు: "కాంగ్రెసు సేవకుడుగా ఏపనిచేయడానికైనా సిద్ధమే కాని కొద్దిసంవత్సరాలపాటు నేను ఇక్కడ వుండటం మంచిది. అవసరంకూడా. కనీసము రెండేళ్ళపాటు ఇక్కడ, ఈ రాష్ట్రంలోనే ఉండదలచుకొన్నాను. ప్రణాళికా పథకాల ప్రగతిని పరిశీలించుటకు జిల్లాలో పర్యటిస్తాను. ప్రజల కష్టాలను, ఇబ్బందులను తెలుసుకుంటాను. ఫిబ్రవరి మొదటివారములో అదిలాబాద్ జిల్లా సందర్శిస్తాను. రెండు, మూడురోజుల క్రితము తూర్పుగోదావరిజిల్లాలో వుండగా కార్యాలయ తతంగము, పరిపాలనలో అసమర్థత, జాప్యమునకు సంబంధించిన సంఘటనను దృష్టికి తెచ్చారు. కరవవద్ద వంతెన నిర్మాణమునకు స్థానికప్రజలు మొత్తము వంతెన కయ్యేఖర్చు రు 1,10,000 లో రు 35 వేలు డిపాజిట్ చేశారు. ఇది జరిగి ఏడు సంవత్సరాలు అయింది. అయినా ఇంతవరకు ఏమీ జరుగలేదు. ఇది మహా దారుణం."

వెంటనే ఇంజనీరును పిలిపించి వంతెన నిర్మాణము పనకు చర్య తీసుకోవలసిందిగా కలెక్టరుతో చెప్పినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

దేశీయ వ్యవహారాలమంత్రిగా భువనేశ్వర్‌లో ముఖ్యమంత్రులు జరిపిన చర్చలలో రాష్ట్రములో మద్యనిషేధవిధానము యథాతథంగా వుండాలని అంగీకరించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. చేక్‌బంద్ నిషేధ చర్యలకు ఏరాష్ట్రము ఈ సందర్భములో ఎల్లాంటిచర్యలు తీసుకోకూడదని నిర్ణయమైందని, అందువలన బొంబాయిలో కూడా మద్యనిషేధమును సడలిస్తూ ప్రకటించిన నిబంధనల అమలు నిలుపుచేయబడిందని అన్నారు. మద్యనిషేధవిధానములో మార్పులు ఏమీలేనందున ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సంతవరకు చెక్కు ఏమీలేదని చెప్పారు.

దేశములోని రాష్ట్రాలు అన్నిటికి వర్తించేవిధంగా మద్యనిషేధ విధానమును నిర్ణయించాలని శ్రీ సంజీవరెడ్డి సూచించారు.

నేతాజీ ప్రసంగాలు

జనవరి 23 న రెండు రికార్డుల విడుదల

న్యూఢిల్లీ, జనవరి 15: తూర్పు ఆసియాలో నేతాజీ సుభాస్ చంద్రబోస్ చేసివున్న ప్రసంగాలు రెండు రికార్డ్ అయినవాటిని నేతాజీ చుట్టం శ్రీమతి ఏ. ఎన్. బిశ్వాస్ నేడు రాష్ట్రపతికి సమర్పించారు.

ఇందులో ఒకటి ఇంగ్లీషు ప్రసంగం; రెండవది బెంగాలీది. ఈ రెంటిని జనవరి 23 న విడుదలచేస్తారు.

ఆ రోజున నేతాజీ 67 వ జయంతి జరుగుతుంది.

నేతాజీ ఇంగ్లీషు ప్రసంగం ఆగ్నేయ ఆసియాలోని భారతీయుల ఉద్దేశించి చేసింది. బెంగాల్ ప్రసంగం భారతదేశంకోసం చేసింది.

ఈ ప్రసంగాల తాలూకు "పేపురి బార్డింగు"లను జపాను విదేశాంగశాఖవారు భద్రపరచి వుంచారు.

ఏప్రిల్ లోపంచాయతీలు సమితులకు ఎన్నికలు

నెలాఖరున ఓటర్ల జాబితాల ప్రకటన

హైదరాబాద్, జనవరి 15 : రాష్ట్రములోని పంచాయతీలు, సమితులకు పోలింగ్ ఏప్రియల్‌లో జరుగనున్నట్లు తాజా కార్యక్రమం ద్వారా తెలుస్తున్నది.

అధ్యక్షుని ఎన్నికలోనూ 20 పరిషత్‌లకు ఎన్నికల నెల్లాళ్ల వ్యవధిలోపూర్తి అవుతాయి.

పంచాయతీ వోటర్ల జాబితా ముసాయిదా ఆక్షేపణలు, సూచనలు తెలుపుటకు వ్యవధి ఇస్తూ జనవరి 30 న ప్రకటిస్తారు.

ఆసులు వున్న బిచ్చగాళ్లు

న్యూఢిల్లీ, జనవరి 16: రాజస్థాన్‌లో జైతాల్ అనే గ్రామంలో 100 బైఘాల భూమి, సాలుకు రు 4000 ఆదాయంగల బిక్షగాళ్ళున్నారు.

సమాజ సంక్షేమ మంత్రి కొనసాగించిన సర్వేలో ఈవిషయం తెలిసివచ్చింది.

బిక్షగాళ్లలో ఫీట్లు కొందరు వున్నారు. వారికిగూడా ఆసులువున్నట్లుగా వున్నట్లు ఈ సర్వేలో తేలింది.

పవిత్రం ఏమంటే ఈబిక్షగాళ్లకు బిక్షం వేసేవాళ్లలో, ఆ బిక్షగాళ్లకన్నా దరిద్రులు వున్నారు.

ఆచారం, సంప్రదాయం—వీటినిఅనుసరించి కుటుంబీకులు బీదవారైనా వుండిగూడా బిక్షగాళ్ళు వచ్చినప్పుడు ఏ కాస్తో దానం చెయ్యలేకుండా వుండిపోతున్నారు. (ఐ. పి. ఏ.)

అమెరికా బియ్యం

రష్యాకు అమ్మకం

వాషింగ్టన్, జనవరి 15 : 15½ మిలియన్ డాలర్లు విలువ చేసే గోధుమలను, 7½ మిలియన్ డాలర్లు విలువచేసే బియ్యాన్ని రష్యాకు అమ్మడానికి అమెరికా వాణిజ్య శాఖవారు ఆమోదించారు.

ఆసలు ఒక కమ్యూనిస్టు దేశానికి అమెరికానుంచి బియ్యం ఎగుమతులకు లైసెన్సు ఇవ్వడం అన్నది ఇదే ప్రథమం.

ఇవ్వాళ్ల అనుమతించిన గోధుమలతోగూడా రష్యాకు అమెరికా, అమ్ముతున్న గోధుమల విలువ 286 మిలియన్ డాలర్లు అవుతున్నది. అనగా 143 మిలియన్ బుషెల్ల గోధుమల ఎగుమతికి అమెరికా ఆమోదించింది.

అయితే ఈ గోధుమలు, ఈ బియ్యంఅమ్మకాలలో 2/3 వంతు సరుకు అమ్మకం కావాలి అంటే ముందు కొన్ని షరతులు పరిపాలనబడాలి. అవేమిటో తెలియదు. అప్పుడుగాని ఈ శాఖ ఈ బేరాన్ని ఖరారుచేయదు.

ఇప్పుడు ఈ వ్యాపారం చేసేందుకు ఏయే కంపెనీలకు లైసెన్సులు జారీచేయబడింది గూడా తెలియరావడంలేదు. కాని కాంటినెంటల్ గ్రెయిన్ కంపెనీ తాను రష్యాకు 50 వేల టన్నుల బియ్యాన్ని అమ్మినట్లు ప్రకటించింది.

జెకోస్లోవేకియాగూడా 2½ మిలియన్ డాలర్ల గోధుమలు అమ్మకానికి లైసెన్సు ఇచ్చినట్లుగూడా ఈ శాఖ ప్రకటించింది.

ధరలను అదుపులో ఉంచడానికి ప్రభుత్వ కృషి

మద్రాస్ శాసనసభల సమష్టి సమావేశంలో గవర్నరు వివరణ

మద్రాస్, జనవరి 16:

జీవితావసరవస్తువుల ధరలను అదుపులో ఉంచుటకుగాను ప్రభుత్వము రాష్ట్ర వ్యాప్తముగా వినియోగదార్ల సహకార సంఘాల ఏర్పాటుకు పూనుకున్నదని ఈ కార్యక్రమమును 50 వేలకుమించి జనాభాగలిగిన మరో 19 పట్టణాలకు వర్తింపజేయాలని నిశ్చయించినట్లు గవర్నరు శ్రీ బిష్ణురాం మేధీ వెల్లడించారు.

గవర్నర్ ఇవాళ ఉదయం మద్రాస్ శాసనసభల సమష్టి సమావేశములో ప్రసంగిస్తూ ప్రణాళిక ప్రగతిపట్ల సంతృప్తిని వెల్లడించారు. అయితే ధరలు హెచ్చుదనముపట్ల ఆందోళనను వ్యక్తముచేశారు.

గవర్నరు, రాగానే శాసనసభ సింహద్వారమువద్ద పరిషత్ అధ్యక్షుడు డాక్టరు చెంచయ్యన్, సభాపతి శ్రీ చెల్లపాండ్యన్ స్వాగతమునిచ్చి ఈ రెగింపుగా వేదికవరకు తోడ్కొనివచ్చారు. నేటి సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుకూడా హాజరయ్యారు.

ప్రారంభములో గవర్నరు ప్రస్తుతము మనకు దురాక్రమణదారుని ఎదుర్కొనేస్థితి, మన దృక్పథానికి అంతర్జాతీయ ఆదరము పుంటున్నప్పటికి సరిహద్దులో అప్రమత్తులుగా వుండవలసిన ఆవశ్యకతను గూర్చి హెచ్చరించారు.

దశాబ్దముపాటు రాష్ట్ర వ్యవహారాలను అతి సామర్థ్యంతో నిర్వహించిన శ్రీ కామరాజుచే పదవీవిరమణను ఒక ప్రధానమైన సంఘటనగా పేర్కొన్నారు.

ప్రణాళికాప్రగతిని, ధరలను అదుపులో వుంచుటకు ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ గవర్నరు ఇలా చెప్పారు: "సుస్థిరత్వమువలన ప్రభుత్వానికి రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధిని సాధించుటకు అవకాశము గలిగింది. పర్యవసానసంవత్సరము ప్రణాళికా పథకాలపై పెట్టుబడి రు 60 కోట్లు ఏర్పాటు అయినప్పటికీ రు 68 కోట్లవరకు వుండవచ్చును. ఈ సంవత్సరాంతమునకు తృతీయ ప్రణాళిక రు 291 కోట్లలో రు 177 కోట్లు అంటే 61% వరకు ఖర్చు అవుతుంది. అనుకున్న ప్రకారము ప్రణాళిక అమలు జరుగుతున్నది. ఈ లెక్కన తృతీయ ప్రణాళికాంతమునకు పెట్టుబడి రు 291 కోట్లనుండి రు 325 కోట్లువరకు పెరగవచ్చును. ప్రణాళికా ప్రగతిని చర్చించే అవకాశము సభ్యులకు ఈ సమావేశములో అభించగలదు. వార్షిక ప్రణాళిక రచనకూడా ప్రారంభమైనది.

ప్రణాళికా ప్రగతి సంతృప్తికరముగావున్నా ధరలలో పెరుగుదలవలన అంతర్గతముగా అసంతృప్తి వుంటున్నది. అవసర వస్తువుల ధరలను కంట్రోలు చేయుటకు ప్రభుత్వము రాష్ట్ర వ్యాప్తముగా వినియోగదార్ల సహకార సంఘాలను ఏర్పాటుచేసింది. 'ఈ కార్యక్రమమును 50 వేలకు మించిన జనాభాగల మరో 19 పట్టణాలకు వర్తింపజేయాలని ఇప్పుడు నిశ్చయించబడింది. ఇందు నిమిత్తము అనులంభ పద్దులలో రు 82 లక్షలు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో వాడకము వస్తువుల పంపిణీ నిమిత్తము ప్రభుత్వము మరో పథకమును ప్రవేశపెట్టదలచింది. దాదాపు 2500 గ్రామసంఘాలకు అవసర వస్తువులను పరిఘరా చేస్తారు. పంపిణీ గ్రామసహకార సంఘాలు, మార్కెటింగ్ సంఘాల ద్వారా జరుగుతుంది.

ధరలను అదుపులో వుంచుటకు ప్రభుత్వము చౌకధర దుకాణాల ఏర్పాటును మన్నారు చేసింది. ప్రస్తుతము 500 దుకాణాలు ఉన్నాయి. 1964 మిల్లర్లు, వర్తకులనుండి నిర్బంధముగా లక్షటన్నుల ధాన్యమును పేక కున్నప్రకారము అమలు జరుగుతున్నాయి. నాల్గవ ప్రణాళికలో ప్రారంభించదలచి పెట్టారు టన్నెల్ హైడల్ పథకము ఈ ప్రణాళికలోపేవూర్తిగానున్నది. తృతీయప్రణాళికలో ఏర్పాటు లేకపోయినా కొడయాల్ పథకము పనికూడా ప్రారంభమైంది. థర్మల్ విద్యుచ్ఛక్తి విస్తరణ కార్యక్రమంక్రింద బేసిన్‌బిడ్జిలో 30 మెగావాట్ల జనరేటరును అమరుటకు పని ప్రారంభమైంది. ప్రణాళికలో విద్యుచ్ఛక్తి క్రింద పెట్టుబడి కేటాయించిన రు 100 కోట్లు కంటే రు 11 కోట్లు మించవచ్చును.

కేవలం వుత్పత్తిని హెచ్చించుటయే గాక ప్రజలందరికి సమాన అవకాశాలు కల్పించుట కూడా ప్రణాళిక లక్ష్యముగా వుండాలి. ఈ లక్ష్యమును దృష్టిలో వుంచుకొని ప్రభుత్వము వృద్ధాప్య పింఛను పథకము ఉచిత విద్యా పథకము, మాధ్యాహ్నిక భోజన పథకములను అమలుజరుపుతున్నారు. ఉద్యోగుల ఆరోగ్య భీమా పథకముక్రింద వీరు 5 కోట్ల ఖర్చుతో ఆస్పత్రులు, డిస్పెంసరీల నిర్మాణము జరుగుతోంది."

ఆరు సంవత్సరాల తమ పాలనలో తమపట్ల ఆదరము చూపినందుకు గవర్నరు తమిళనాడు ప్రజలకు కృతజ్ఞత తెలిపారు.

రించదలచారు.

విమానాశ్రయ ఇది తాత్కాలికవర్యలుమాత్రమే ఉత్పత్తి పెరిగితేతప్ప ధరలు అదుపులోకిరావు. ఈ విషయాన్ని గుర్తించి ప్రభుత్వము అయిదేళ్లలో ఆహారధాన్యాల ఉత్పత్తిని 30% హెచ్చించాలని లక్ష్యముగా పెట్టుకున్నది. మొదటి రెండేళ్లలో అదనముగా 5.37 లక్షల టన్నుల ఉత్పత్తికి అవకాశము కల్పించబడింది. ఎరువుల వాడకము వృద్ధికాలేదు. అందువలన ఎరువుల పంపిణీకిగల అవరోధాలన్నింటిని తొలగించాలి.

వ్యవసాయంలోపాటు పరిశ్రమలు కూడా వృద్ధిఅవడము చాలా అవసరం. లఘుపరిశ్రమల రంగములో అభివృద్ధి అనేకమందిని ఆకర్షించింది. నైవేలిలిగ్నైట్, సేలం ఇనుముతో ఉక్కుకర్మాగారం స్థాపనకు దర్యాప్తు జరుగుతోంది. అమెరికాలో జరిగిన పరీక్షలద్వారా ముడిలిగ్నైట్ వినియోగించవచ్చని తేలింది.

పరిశ్రమల అభివృద్ధికి ప్రధాన కారణము విద్యుచ్ఛక్తి. విద్యుచ్ఛక్తికి పథకాలన్ని అనుసంధానానికి హాజరవుతారు." అని ముఖ్యమంత్రి చెప్పారు.

తాము కేంద్రానికి పంపిన అవకాశాలను సంబంధించిన ప్రశ్నకు సమాధానము ఇస్తూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు: "కాంగ్రెసు సేవకుడుగా ఏపనిచేయడానికైనా సిద్ధమే కాని కొద్దిసంవత్సరాలపాటు నేను ఇక్కడ వుండటం మంచిది. అవసరంకూడా. కనీసము రెండేళ్ళపాటు ఇక్కడ, ఈ రాష్ట్రంలోనే ఉండదలచుకొన్నాను. ప్రణాళికా పథకాల ప్రగతిని పరిశీలించుటకు జిల్లాలో పర్యటిస్తాను. ప్రజల కష్టాలను, ఇబ్బందులను తెలుసుకుంటాను. ఫిబ్రవరి మొదటివారములో అదిలాబాద్ జిల్లా సందర్శిస్తాను. రెండు, మూడురోజుల క్రితము తూర్పుగోదావరిజిల్లాలో వుండగా కార్యాలయ తతంగము, పరిపాలనలో అసమర్థత, జాప్యమునకు సంబంధించిన సంఘటనను దృష్టికి తెచ్చారు. కరవవద్ద వంతెన నిర్మాణమునకు స్థానికప్రజలు మొత్తము వంతెన కయ్యేఖర్చు రు 1,10,000 లో రు 35 వేలు డిపాజిట్ చేశారు. ఇది జరిగి ఏడు సంవత్సరాలు అయింది. అయినా ఇంతవరకు ఏమీ జరుగలేదు. ఇది మహా దారుణం."

వెంటనే ఇంజనీరును పిలిపించి వంతెన నిర్మాణము పనకు చర్య తీసుకోవలసిందిగా కలెక్టరుతో చెప్పినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

దేశీయ వ్యవహారాలమంత్రిగా భువనేశ్వర్‌లో ముఖ్యమంత్రులు జరిపిన చర్చలలో రాష్ట్రములో మద్యనిషేధవిధానము యథాతథంగా వుండాలని అంగీకరించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. చేక్‌బంద్ నిషేధ చర్యలకు ఏరాష్ట్రము ఈ సందర్భములో ఎల్లాంటిచర్యలు తీసుకోకూడదని నిర్ణయమైందని, అందువలన బొంబాయిలో కూడా మద్యనిషేధమును సడలిస్తూ ప్రకటించిన నిబంధనల అమలు నిలుపుచేయబడిందని అన్నారు. మద్యనిషేధవిధానములో మార్పులు ఏమీలేనందున ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సంతవరకు చెక్కు ఏమీలేదని చెప్పారు.

దేశములోని రాష్ట్రాలు అన్నిటికి వర్తించేవిధంగా మద్యనిషేధ విధానమును నిర్ణయించాలని శ్రీ సంజీవరెడ్డి సూచించారు.

బ్రిటిష్ నౌకకు తుపాను దెబ్బ

న్యూయార్కు, జనవరి 15: మిడిల్‌సెక్స్ ట్రేడర్ అనే బ్రిటిష్ నౌక నోవాస్కోషియా తీరంలో పోర్టిపాక్స్‌కు ఆగ్నేయంగా 400 మైళ్లలో తుపాను తాకిడికి బెబ్బతింటున్నట్లు వార్తలు వస్తున్నాయి. 18 అడుగుల ఎత్తున సముద్రపు కెరటాలు వచ్చి ఈ నౌకనుముంచివేస్తున్నాయి.

సముద్రం గనుక శాంతించకపోతే ఈ నౌకలోవున్న 40 మంది పనివారిని రక్షించడం కష్టంకాగలదని వాతావరణ శాస్త్ర నిపుణులు అంటున్నారు.

పి. ఎల్. 480 క్రింద సహాయంపై చర్చలు

నిల్వ డబ్బు వాడకంపై అమెరికాలో రెండు భావాలు

న్యూఢిల్లీ, జనవరి 15: పి. ఎల్. 480 క్రింద జరుగుతున్న సహాయంపై సమీక్షకు సంబంధించిన మంతనాలను అమెరికా అధికారులు ఇక్కడి అధికారులతో ప్రారంభం చేశారు.

అమెరికా ప్రభుత్వం "శాంతికోసం ఆహారం" కార్యక్రమం డైరెక్టరు క్రింది ఉద్యోగి శ్రీ జెర్స్ ఇక్కడి అధికారులతో ఈ విషయమై మంతనాలు సాగించారు.

1965 జూన్‌దాకా ఈ సహాయ కార్యక్రమాన్ని పొడిగించవలసిన అవసరాన్ని గూర్చిన తమ అభిప్రాయాలను ఈ అధికారులు శ్రీ జెర్స్‌కు విన్నవించుకున్నారు.

అట్లాగే భారతప్రభుత్వంపాయదలచుకున్న ధాన్యపు నిల్వలసంగతిగూడా ఆయన దృష్టికి తేబడింది.

పి. ఎల్. 480 సహాయంక్రింద చేసిన రూపాయల వాడకాన్నిగూర్చిన సమస్యపై గూడా ఈ సందర్భంలో చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రోసు పడుతున్న డబ్బును అట్లా వుంచరాదని, వెంటనే ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలక్రింద ఖర్చులకు వినియోగించాలని అమెరికాలో కొందరు సూచిస్తున్నారు.

మరికొందరు ఈ డబ్బు అట్లా ప్రోసు పడుతున్నందువల్ల, భారతదేశంలో ద్రవ్యోల్బణం లక్షణాలను అరికట్టడం సాధ్యం అవుతున్నది గనుక, ఆ ధనం వినియోగాలు విషయంలో జాగ్రత్త అవసరమని హెచ్చరిస్తున్నారు. (నాఫెస్)

పోలీసు ఆధీనంలో నిందితుని మృతి

ఢిల్లీ పోలీస్ స్టేషన్ పై గుంపు దాడి : 50 మందికి దెబ్బలు

న్యూఢిల్లీ, జనవరి 16: ఈ నగరం పశ్చిమ ప్రాంతంలోని పటేల్‌నగర్ పోలీసు స్టేషనుసమీప నిన్న ఒక పెద్ద గుంపుకూడి, పోలీసులకూ సంఘర్షణ జరిగింది. దాదాపు 50 మందికి దెబ్బలు తగిలాయి. వారిలో 40 మంది పోలీసులే.

గుంపులోనివారు పోలీసుస్టేషను మీద, అక్కడవున్న పోలీసులమీద రాళ్లు రువ్వారు. గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

గుంపులో సుమారు 2000 మంది వుంటారు. చాలామంది వీధులు వూడ్చేవారు. వారితోటి పనివాడొకడు పోలీసు కస్టడీలో వుండగా చనిపోయినందున ఆ సమ్మెరి, నిరసన తెల్పుతూ వారంతా నిన్న మధ్యాహ్నం పదన్నొందు గంటల వేళ ఆ స్టేషన్ ముట్టడించివేయాలని సంఘర్షణకు ముందు ఆ పోలీసుస్టేషన్‌లోని దారులన్నీ చెట్టాచెదారంతో నింపివేసి, రాకపోకలకు ఆటంకం కలిగించారు.

ఆ చనిపోయిన వ్యక్తిని ఒక దొంగతనం సందర్భంలో పోలీసులు పట్టుకొన్నారనీ, వారు చావకొట్టినందువల్లనే అతడు చనిపోయాడనీ వీధులు వూడ్చేవారు అంటున్నారు. ఆవ్యక్తి పోలీసుస్టేషను పెరట్లోనుండి ఎక్కి అక్కడి నుంచి వురికి చనిపోయాడని పోలీసులు అంటున్నారు.

కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనకు యోచన

తిరిగి ఎన్నికలు జరిగే సూచన

న్యూఢిల్లీ, జనవరి 15: కాశ్మీరులో ప్రస్తుత మంత్రివర్గాన్ని రద్దుపరచి సదర్-ఇ-రియాసత్ ద్వారా రాష్ట్రపతిపాలన ఏర్పాటు చేయాలని భారతప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది.

పశ్చాత్తాపకేంద్రం అపహరణ జరిగినానే ఈ ప్రతిపాదన భారతప్రభుత్వం పరిశీలించింది. తరువాత మళ్లీ అది దొరకడం, యథాస్థానంలో వుంచడం, పరిస్థితులు సామాన్యతకు రావడం జరిగింది. అయినా దేశీయాంగశాఖ కార్యదర్శి శ్రీ విశ్వనాథన్ శ్రీనగరునుంచి రాగానే సమర్పించిన నివేదికదృష్ట్యా తిరిగి ఈ విషయమై ఆలోచన ప్రారంభించింది.

రాష్ట్రపతిపాలన కొద్దికాలం మాత్రమే వుంటుంది. ఆ పిదప సుర్వీ ఎన్నికలు జరుగుతాయి. బాధ్యతయుత ప్రభుత్వస్థాపన జరుగుతుంది.

షేక్ అబ్దుల్లా అనుచరులు ప్రస్తుత మంత్రివర్గం రద్దు, రాష్ట్రపరిపాలన, కోరుతున్నారు. కనుక దీనికి ప్రాముఖ్యం కలదని రాజకీయ పరిశీలకుల భావం. [ఐ. పి. ఏ.]

మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు సమస్య

నిజలింగప్ప, పటాస్కర్‌ల చర్చలు

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, జనవరి 16: మైసూరు, మహారాష్ట్రాల మధ్య ఏర్పడిన సరిహద్దు వివాదాన్నిగూర్చి శ్రీ పటాస్కర్ గత వారాంతంలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పతో చర్చించారు. అనధికారికంగా సాగిన ఈ చర్చలు స్నేహపూర్వకంగా జరిగినవనీ, ఈ సరిహద్దు సమస్య పరిష్కారానికి గ్రామాన్ని ఒక 'యూనిట్'గా తీసుకోవడం మైసూరు అంగీకరించని పక్షంలో ఉభయరాష్ట్రాలకు ఆమోదయోగ్యమైన సూత్రాన్నిరూపొందించవచ్చునే అభిప్రాయాన్ని శ్రీ పటాస్కర్ వ్యక్తిగత హోదాలో వెల్లడించారని తెలిసింది.

వివేకానంద శత జయంత్యుత్సవం

మద్రాస్, జనవరి 16: స్వామి వివేకానంద శత జయంత్యుత్సవాల సందర్భమున 17 వ తేదీ సాయంత్రం 6 నుండి 8 వరకు సుహిలా మహోత్సవ జరుగుతుంది. కేంద్ర ఉపమంత్రి శ్రీమతి యస్. లక్ష్మీమీనన్ అధ్యక్షతవహిస్తారు. స్వామి వివేకానంద గూర్చి స్వామి ప్రభవానందజీ శ్రీ ఆండాల్ గూర్చి శ్రీమతి ఆర్. ఎస్. సుబ్బలక్ష్మి, రీజియా భక్తురాలి గూర్చి శ్రీమతి మెహమూదా హోజాపరీఫ్ ఉపన్యసిస్తారు.



సైనికదినోత్సవ సందర్భంగా ఢిల్లీలో జరిగిన ప్రత్యేక విన్యాసాన్ని పదాతిదళాధిపతి చౌదరి అలంకరించారు.

వర్గప్రకటనలు

ఏజంట్లు కావలెను

శాల్వాలు, చీరలు విక్రయించుటకు పార్ట్-టైమ్‌కు ఏజెంట్లు కావలెను. హిందీ లేక ఇంగ్లీషులో వివరములకు, ఉచిత శాంపిల్సుకు వ్రాయండి: Gaudson Mills, 367, Industrial Area, (A) Ludhiana

సెట్లు బడి కావలెను

లాభదాయకమైన వ్యాపారమును లాభము & పెట్టి పంచుకునే పద్ధతిమీద విజయవాడలో జరపుటకై రు. 15,000 ధనము కావలెను. ధనమిచ్చువారు విజయవాడ వార్తాన మిక్కిలి అనుకూలము. వివరములకు: బాక్సు నెం. 187, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1కి వ్రాయండి.

టెండరు నోటీసు

జిల్లా పరిషత్తు, కాకినాడ

తూర్పుగోదావరి జిల్లాపరిషత్‌వారి యాజమాన్యములోనున్న అన్న సత్రములకు తేదీ 1-4-1964 లగాయతు 31-3-1965 తేదీ ఆఖరు వరకు కావలసిన భోజన సామగ్రి లేక వంట సామగ్రి సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు ప్రతి సత్రమునకు వేర్వేరుగా 4-2-64 వ తేదీ సా॥ 4-00 గంటల వరకు తీసుకొనబడును.

వివరములు, టెండరు ఫారములకు జిల్లా పరిషత్తు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం) డి. పి. వెంకయ్య,
శెక్రటరీ, జిల్లా పరిషత్, కాకినాడ

టెండరు నోటీసు

పాలంగి పంచాయితీ

పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు తాలూకా, పాలంగి గ్రామ పంచాయితీయొక్క ఈ క్రింద వివరించిన పని చేయుటకు సీలు వేసిన టెండర్లు సరళ పంచాయితీ ప్రెసిడెంటు దగ్గర వారి లిఖిత అధికారము పొందిన మరి యొకరిచే గాని 25-1-64 తేదీ సా॥ 4 గంటలవరకు స్వీకరించబడి, అదే రోజు సా॥ 4-30 గంటలకు తెరవబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళ కాలమందు తెలుసుకొనవచ్చును.

పిలుకూరివారి పిఠాపురం వేయుట:
ఎస్టిమేటు మొత్తం: రు. 5,000/-
డెపాజిటు వసూలు ధరావతు: రు. 150/-

(సం) వెక్కంటి వెంకటనారాయణ,
ప్రెసిడెంటు.

ఓరిస్సా ప్రభుత్వము

ఎయిరో ఇంజన్ ఫ్యాక్టరీ ప్రాజెక్టు

టెండర్ నోటీసు

నెం. 75:- కోరాపుట్ జిల్లాలోని సుబేదారు (రాష్ట్ర పీడబ్ల్యు.డి. సిబ్బంది గృహములకు లోపలి నీటి సరఫరా, ఆరోగ్య వసతులు మరియు మురుగునీటి పారుదల వసతులు చేయుటకు", పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగులోని 'ఎ' తరగతి కంట్రాక్టర్ల వద్దనుండి సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. పని యొక్క మొత్తము విలువ రు. 5,44,000/- మాత్రమే. పూర్తి వివరములు, స్పెసిఫికేషనులు కావలసినవారు రు. 20/- (ఇరవై రూపాయలు మాత్రమే) లను రొఖముగా గాని లేక మేనేజరుద్వారా గాని చెల్లించి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్తు డివిజను, ఎయిరో ఇంజన్ ఫ్యాక్టరీ ప్రాజెక్టు, భువనేశ్వర్ వారి ఆఫీసు నుండి పొందవచ్చును.

టెండర్లు అందుకొనబడు ఆఖరు తేది: 27-1-64.

ఎ. సి. పాత్రీ,
చీఫ్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్,
ఎయిరో ఇంజన్ ఫ్యాక్టరీ, భువనేశ్వర్.

ఏర్ కింగ్ ట్రాన్‌సిస్టర్

జపాన్‌లో కనిపెట్టిన పాకెట్ రేడియో. పెద్ద రేడియో వలె పనిచేయును. అన్ని ట్రాన్‌సిస్టర్లు కౌండ్ స్పీకర్లు గ్యారంటీగలవి. జపాన్ తయారు.



మీరు కోరిన చోటులో సంగీతం, వార్తలు వినవచ్చును. స్థానికముగా ప్రపంచములోని ప్రతి స్టేషను వినవచ్చును. అందరికు సిద్ధంగా పంపబడును. టార్చిసెల్‌లో పనిచేయును. లనువైనది. అందమైనది. బరువైనది. పనుపేయుచలెచున్నది. 3వ॥ న్యారంటీ మోడలు నెం. AM 55 వెల రు. 45-50. VPP ఛార్జు రు 4. రేడియోలోలువంచి రు 5

Add: INDUSCO (AD-49)
P.O. Box 1858, DELHI-6

గుండుగొలను పంచాయితీ - టెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు తాలూకా, గుండుగొలను పంచాయతీలో ఈ దిగువ నుదహరించిన పనులు, నిర్వహించుటకుగాను సీలు వేసిన టెండర్లు 21-1-1964 వ తేదీ సాయంత్రం 3 గంటలవరకూ పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే స్వీకరింపబడును. పదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 3 గంటలకు పంచాయతీ ఆఫీసులో అప్పటికి హాజరుగా యున్న కంట్రాక్టర్లు యెదుట తెరువబడును. ఎస్టిమేటు విలువలో 5% ధరావతు ముందుగా చెల్లించి, ప్రవేశమునకు విడివిడిగా టెండర్లు దాఖలు చేయవలెను. అంగీకరింపబడిన కాంట్రాక్టరుకు, పదరు పనులను ఈ ఆర్థిక సంవత్సరము లోపున పూర్తి చేయవలెను. టెండరు నమూనాలు, ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

క్రమ నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం
1.	పొలమూరు రోడ్డునుండి గోరీలకుంట ప్రక్కగా శ్రీశైలంగారి ఇంటివరకూ పుష్ప రోడ్డును గ్రావెలు వేయుట	750-00
2.	పూలపేట 6 వ వార్డులో శ్రీ పుల్లాబొట్ల రామమూర్తిగారి ఇంటి దెనుక భాళీస్థలము లోపక్క మరుగుదొడ్డి కట్టుట	2400-00
3.	2 వ వార్డులో స్మశానమునకు సమీపములో నున్న భాళీస్థలములో వర్జ్య మరుగుదొడ్డి కట్టుట	2400-00

గుండుగొలను,
10-1-1964

(సం) బి. హెచ్. పూర్ణచంద్రరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కృష్ణాజిల్లాలోనే బియ్యం రవాణాపై నిషేధం

వర్తకుల ఆందోళన: విజయవాడలో బియ్యం బస్తా ధర రు 4 పెరుగుదల

బందరు, జనవరి 15: బెజవాడకు చుట్టుప్రక్కల ఊళ్లనుండికూడా లారీలను పోనివ్వక బందరు, విజయవాడ రోడ్డుమీద వున్న పారిశ్రామికవాడవద్ద ఏర్పాటైన చెక్‌పోస్టువద్ద నిలిపివేయడము, లారీలలోని బియ్యాన్ని, నూకలను స్వాధీనపరుచుకోవటం జరుగుతున్నది. ఇలా స్వాధీనపరుచుకున్న సరుకులకు 'పార్టీ'లనుండి హామీ ఉత్తరాలు తీసుకుని అధికారులు, కోరినవెంటనే హాజరు పరచగలమనే పూచీపై కొంత సరుకు విడుదల చేయటం కూడా జరుగుతున్నది.

5, 6 తేదీలలో బియ్యపులారీలనుపూర్తిగా నిలిపివేశారు. ఆ సరుకును స్వాధీనపరుచుకున్నారు. ప్రభుత్వాదేశానుసారం జిల్లా ఆహారధాన్యాల కొనుగోలు అధికారి కృష్ణాజిల్లానుండి ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు ధాన్యం, బియ్యంరవాణా నిషేధిస్తూ ఈ నెల 3 వ తేదీ ఉత్తరువులు చేయటం జరిగింది. రవాణా నిషేధిస్తూ జారీచేసిన ఉత్తర్వులో నూకలగురించి ఏ విధంగా పేర్కొనలేదు. అయినా నూకల రవాణాకూడా ఉద్యోగులు నిలిపివేయటం ఆశ్చర్యం కల్గించుతున్నదనీ, పేదప్రజలు ఉపయోగించుకునే నూకలు పలుప్రాంతాలకు లారీలలోవెళ్లటం మామూలే నని, అయినా ఏ ఆదేశంలేకుండా దీనినికూడా నిలిపివేయటం దారుణమనిపిస్తున్నారు. ఈ విధంగా నిలిపివేస్తున్న ఉద్యోగులు, అధికారులు ఉత్తర్వులకు వివరితార్థాలు తీసి అమలుచేయటం వర్తకులు నిరంకుశచర్యగా భావిస్తున్నారు.

ఈ నిషేధపుఉత్తర్వు అమలుకు వచ్చిన రెండు వారాలలో ఒక్క విజయవాడలోనే బియ్యం బస్తాకు నాలుగు రూపాయలవరకు పెరిగిపోయినది.

ప్రభుత్వం యికనైనా తన ఉత్తర్వులు సరిగా పేదప్రజల బాధల్ని ఉద్దరించేందుకు సత్రమంగా అమలుచేయటం అవసరమని, యిది సోషలిస్టు సిద్ధాంతం అనుసరపరచబూనే ప్రభుత్వ ధర్మం అని అంటున్నారు.

చెక్‌పోస్టులో సరుకును (బియ్యాన్ని) స్వాధీనపరుచుకొనడం న్యాయంకాదని, ఫలానా తేదీనుండి రవాణా నిలుపుతున్నామని అధికార ప్రకటన దినపత్రికల్లో వేయటం జరగటం లేదని ప్రభుత్వం సహాంనేవిధానంవలన అధికారులపై వర్తకులు ఆధారపడేట్లు చూస్తున్నారని, దీనివల్ల అవినీతికి అవకాశం ఏర్పడుతుందని, వర్తకులపై ప్రభుత్వానికి ఉన్న కోపాన్ని వ్యతిరేకతను ఈ పద్ధతిద్వారా తీర్చుకుంటున్నారా? అనే అభిప్రాయం వర్తకులలో కలుగుతోంది.

ఇకనైనా ఆదేశాలను వివరంగా దినపత్రికలద్వారా ముందుగా ప్రకటించి పరిగా అమలు పరుస్తే బాగుంటుందని మిల్లర్లు, వర్తకులు అభిప్రాయపడ్డారు.

జిల్లాలోనుండి విజయవాడకు పట్టాలుకు (బియ్యం)పై వేటినుండి నిషేధం కొంత వరకు సడలించారని వార్త లొచ్చాయి. అధికార పూర్వకంగా మాత్రం ఏమీ తెలియటంలేదు.

గోవా శాసనసభ్యులకు గవర్నర్ విజ్ఞప్తి

పాంజిమ్, జనవరి 13: గోవా, దయ్యూ, డామన్ కేంద్రపాలిత ప్రాంతం ప్రజల సంక్షేమం తమ ప్రధాన బాధ్యతగా ఉండాలని చేస్తున్నదంతా తమ శ్రేయస్సు, సుఖసౌభాగ్యాల కోసమేనని భావాన్ని వారికి కల్గించాలని వేడు లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ముల్క్‌రాజ్ సచ్‌దేవ్ శాసనసభ సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

గోవా కున్న సమస్యలు క్లిష్టమైనవనీ, అసంఖ్యాకమైనవనీ, అయినప్పటికీ అందరూ ఆదుకుని ఆదర్శప్రజాభావంతో విధేయంతంగా పనిచేస్తే వాటిని పరిష్కరించుకో వచ్చునని గవర్నర్ అన్నారు. అందుకు ఓర్పు, కఠిన పరిశ్రమ, నైపుణ్యం, అన్నిటికీమించి ఆ సమస్యలను లోతుగా అర్థంచేసుకోవటం అవసరమని అయన శాసనసభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

ప్రతి పౌరునికి వెంట వెంటనే న్యాయం సమకూరేట్లు చూడాలని, లంచగొండితనం నిర్మూలించవలసిన అవసరం ఎక్కువగా ఉందని ఆయన సూచించారు.

ఇందుకుగాను తమ ప్రభుత్వం పరిపాలనా యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించడానికి చర్యలు తీసుకుంటుందని, అవసరమైన శాఖలు పదవులకు రద్దుచేసి ఈ ఇతరశాఖకు ఆ పనిని పునః పంపిణీ చేయటానికిగాను ఈపని జరుగుతుందని ఆయన తెల్పారు. ఈ విధంగా మిగిల్చేదబ్బును అభివృద్ధి కార్యక్రమాలకు మళ్లించవచ్చునని ఆయన సూచించారు.

ప్రజలను బలవంతపెట్టరాదని శ్రీ నిజలింగప్ప

బెంగుళూరు, జనవరి 11: మహారాష్ట్రితోగాని, మైసూరుతోగాని గోవా విలీనానికి గోవాప్రజలను బలవంతంచేయడం పరైన పద్ధతికాదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప వేడిక్కడ చెప్పారు.

ఆయన పత్రికావిశేషరులతో ఇంకా యిలా అన్నారు: సాంస్కృతికంగాను, చారిత్రికంగాను గోవా మైసూరులో ఒక భాగంగానే వుండినదని నా అభిప్రాయము.

గోవాప్రజలు ప్రస్తుతము ఏర్పాటైవున్న ప్రజాస్వామ్య పరిపాలనను అనుభవించనివ్వాలి. భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభ విందర్భంలో గోవానుండి వచ్చిన 6 మంది కాంగ్రెసువాదులు నన్ను కలుసుకొన్నారు. మహారాష్ట్రితోగోవాను విలీనంచేయాలన్న కోర్కె విషయంలో వారి ఆందోళనను వ్యక్తపరచారు. గోవాలో కాంగ్రెసును మొదట పటిష్ఠంచేయండని వారికి చెప్పాను.

మహారాష్ట్రులు గోవాను ఎప్పుడూ పరిపాలించివుండలేదు. గోవాలో ప్రజలు మాట్లాడే భాష కొంకణి. గోవాప్రజలు మైసూరులో గోవా విలీనానికి హర్షిస్తున్నారు. ఎందుకంటే మైసూరులో దాదాపు 5 లక్షలమంది కొంకణి భాష మాట్లాడే ప్రజలున్నారు. మైసూరులో కొంకణి మాట్లాడే ప్రజలతో కలిపివుండడము గోవాప్రజలకే ప్రయోజనకరంగా వుంటుంది."

చైనాతో సంబంధాలు: కెనడా వైఖరి

విన్నిపెగ్, జన 13: చైనాతో వ్యాపార సంబంధాలను, సాంస్కృతిక సంబంధాలను పెంచుకోవడం అవసరమని, కెనడా ప్రభుత్వం అభిప్రాయం ఇందుకు అనుకూలంగా వున్నదని కెనడా విదేశాంగమంత్రి శ్రీ పాల్‌మార్టిన్స్ నిన్న ఇచ్చిన పత్రికా విశేషరులతో మాట్లాడుతూ అన్నారు.

"కమ్యూనిస్టుదేశాలను అవి ప్రపంచంలో ఏ ఖండానికి చెందినవి అయినాసరే-ఏకాకి దేశాలను చేయడంలో ప్రమాదం వున్నదని అంతా ఆ ప్రమాదాన్ని గుర్తించడం అవసరమని అయన విశదం చేశారు.

పెకింగ్‌లో త్వరలో కెనడా వాణ్ణి ఏదో గాన్ని ఏర్పాటు చేయవచ్చునని శ్రీ మార్టిన్ అన్నారు.

సూరేపల్లిగ్రామంలో 40 ఇండు దగ్ధం

తర్లుపాడు, జనవరి 16: వెల్లూరుజిల్లా పాదిరి తాలూకా మాలేపల్లిగ్రామంలో గత శనివారం అగ్నిప్రమాదం సంభవించి 40ఇళ్లు కాలిపోయాయి.

శంకర్స్‌వీక్లీ పత్రిక వ్యాసరచన పోటీలో ఆస్ట్రేలియా బాలిక పీరీ కింగ్‌బార్న్ వెండి-కంచు-రాగి లోహాల మిశ్రమంతో తయారుచేసిన ఒక పళ్లెరాన్ని బహుమతిగా గెలుచుకున్నది. కాన్బెరాలోని భారత హైకమీషనర్ శ్రీ బి. కె. మసాని బహుమతిని బాలికకు అందజేశారు.

క్రీడారంగం:

రెండవ క్రికెట్ టెస్టులో కొత్తవారికి ప్రవేశం

కృపాల్ సింగ్, రంజనేలస్తానే రాజేందర్‌పాల్, చంద్రశేఖర్‌ల ఎన్నిక

మదరాసు, జనవరి 16: జనవరి 21 న బొంబాయిపద్ద ప్రారంభమవుతున్న రెండవ టెస్టులో రాజేందర్ పాల్ (ఢిల్లీ), బి. ఎస్. చంద్రశేఖర్ (మైసూర్) అనే యిద్దరు ఆటగాళ్లు టెస్టు మ్యాచిలో కొత్తగా ఆడబోతున్నారు.

మదరాసులో నిన్న ఎం. సి. సి. కి, భారత్‌కు మధ్య డ్రాగా అంతమైన మొదటిటెస్టులో పాల్గొన్న వి. బి. రంజనే, ఏ. జి. కృపాల్ సింగ్‌లస్థానే వీరు ప్రవేశపెట్టబడ్డారు.

నిన్న సాయంత్రం ప్రకటించబడినటీములో ఈ క్రింది వారున్నారు:

పటౌడీనవాబు (కెప్టెన్), సి. జి. బోర్డే, వి. ఎల్. మంజ్రేకర్, ఎం. ఎల్. జైసింహా, ఆర్. జి. నడ్‌కర్ణి, బి. కె. కుందరన్, వి. మెహ్రా, డి. ఎస్. నర్దేశాయ్, ఎస్. ఎ. దురాని, రాజేందర్‌పాల్, బి. ఎస్. చంద్రశేఖర్. 12 వ సునిషి: ఆర్. ఎఫ్. సుర్తీ, రిజర్వులు: ఎఫ్. ఎం. ఇంజినీర్, హనుమంత్‌సింగ్, పి. సి. పాద్దార్.

కలకత్తా టెస్టు. తేదీలలో మార్పులేదు

కలకత్తా, జనవరి 15: భారత్, ఇంగ్లండ్‌ల మధ్య కలకత్తాలో జరుగనున్న మూడవ టెస్టును యింతకుముందు నిర్ణయించబడిన తేదీలకే తన అసోసియేషన్ అంటిపెట్టుకుని వుంటుందని బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ గౌరవకార్యదర్శి శ్రీ ఎస్. సి. కోలే నేడిక్కడ తెలియజేశారు.

బోర్డు నిర్ణయం ఒకటి రెండురోజుల్లో తెలుస్తుందన్నారు.

బలరామ్ పై భూపతి గెలుపు

ఆంధ్ర టెన్నిస్ ఛాంపియన్ షిప్స్

గుంటూరు, జనవరి 15: ఈ ఉదయం జరిగిన వాల్వ్ర ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో భారత జూనియర్ ఛాంపియన్లలో రెండవవారుగా పరిగణించబడుతున్న బలరాం ఓడిపోవటం అందరికీ విభ్రాంతి కలిగించింది. విజయవాడ ఆంధ్ర లయోలాకళాశాలకు చెందిన సి. జి. కె. భూపతి గంటన్నర పేపు సాగిన మూడుసెట్ల మ్యాచిలో బలరాంను ఓడించారు. (స్కోరు 3-6, 7-5, 6-4.)

భూపతి మొదటిసెట్టులో అంతనిలకడగా ఆడలేకపోయారు. అయితే 2, 3 సెట్లలో విజృంభించి తనకంటె బాగా అనుభవజ్ఞుడైన ప్రత్యర్థిపై విజయం సాధించారు. రెండవ సెట్టు 12 వ గేము అయిదుసార్లు 'డ్యూస్' అయింది. ఆఖరుకు సెట్టును సెట్టును భూపతి గెల్చుకొన్నారు.

సాయంత్రం, రష్యన్ ఆటగాడు సెర్గెయ్ విక్‌చేస్ లయోలా కాలేజి ఆటగానిని 6-0, 6-0 తో ఓడించారు.

ఆంధ్ర కబడీటీము సెలెక్షన్లు

విజయవాడ, జనవరి 15: ఆంధ్ర కబడీటీము సెలెక్షన్లు కృష్ణాజిల్లా ముదివేర్లి వద్ద జనవరి 29. 30 తేదీలలో జరుగుతవి. ఈ ఛాంపియన్‌షిప్ పోటీలో ఎన్నుకొనబడిన టీము' కలకత్తాలో ఫిబ్రవరి ఆఖరువారంలో జరుగనున్న జాతీయ కబడీ ఛాంపియన్‌షిప్ పోటీలను నెంపబడుతుంది.

ఈ టూర్నమెంటులో పాల్గొనగోరేవారు సి. హెచ్. మాధవరావు, గౌరవ కార్యదర్శి, ఆంధ్ర కబడీ అసోసియేషన్, పటమట, విజయవాడ చిరునామాకు వ్రాసి వివరాలు తెలుసుకొనవలసి వుంటుంది.

విజయవాడ వెల్‌కమ్ క్రికెట్

విజయవాడ, జనవరి 16: నేడు జరిగిన వెల్‌కమ్ క్రికెట్ టోర్నమెంట్‌లో డి. బి. కె. రైల్వే ప్రాజెక్ట్, వాల్తేరు విజయా క్రికెట్ క్లబ్, విజయవాడ పై 6 వికెట్లు తేడాతో అఖండ విజయం సాధించారు.

డి. బి. కె. రైల్వే జట్టువారిలో వర్మ, రామచంద్రరావు, మరియు సుందరలు విజయావారు బౌలింగ్ చేసినప్పటికిని సునాయాసముగా ఆడి తమజట్టుకు విజయం చేకూర్చారు.

స్కోరు: విజయా క్రికెట్ క్లబ్: 9 వికెట్లకు 112 (45 ఓవర్లలో) ఎ. వి. ఆర్. ప్రసాద్ 29 నాటౌట్; వర్మ (6 కి 43.)

డి. బి. కె. రైల్వే: 4 వికెట్లకు 113 (31.3 ఓవర్లు) వర్మ 36, రామచంద్రరావు 26 నాటౌట్, సుందరం 23 నాటౌట్, రామకృష్ణ (3 కి 37.)

విజయవాడ, జనవరి 16: ఈ 11 న జరిగిన వెల్‌కమ్ క్రికెట్ టోర్నమెంట్‌లో సదరన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్, విజయవాడ జట్టు హైద్రాబాద్ జట్టుగు సిటీ సైన్స్ కాలేజిని 34 పరుగులతో ఓడించి సెమి-ఫైనల్‌కు చేరుకొన్నారు.

స్కోరు: సదరన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్: 129 (వరదరాజన్ 30, శర్మ 22 వైద్యనాథన్ 22, నజీబ్ అహ్మద్ 4 కి 54, పాషా 3 కి 27).

సిటి సైన్స్ కాలేజి: 95 (మీరాజ్ 37, ఇరియాన్ 21 మెగి 3 కి 26, పటేల్ 2 కి 29.)

కేరళ కిసాన్‌ల ఉపవాస సంకల్పం విరమణ

రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం తెలిపిన ఫలితం

న్యూఢిల్లీ, జనవరి 11: కేరళ భూసంస్కరణలబిల్లుకు అనమ్మతితెలుపుతూ రాష్ట్రపతి భవనంముందు కేరళ కిసాన్ సంఘంకు చెందిన సభ్యులు సంకల్పించిన ఉపవాసదీక్షను విరమించుకున్నారు.

అఖిలభారత కిసాన్‌సభ అధ్యక్షుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఈసంగతి ఇవాళ ఇక్కడ ఒక సభలో చెల్లడించారు. కేరళ భూసంస్కరణల బిల్లుకు రాష్ట్రపతి అప్పుడే ఆమోదంతెలపడం చేత, ఈ ఉపవాసదీక్షవల్ల లాభంలేదని విరమించినట్లు అయన చెప్పారు. ఇప్పుడిక ఈ చట్టం అమలువిషయంలో కిసాన్ ప్రతిభ టిస్తారని శ్రీ గోపాలన్ అన్నారు.

ఉపవాసదీక్షలో పాల్గొనడానికి కేరళ రక్షక నియమ సమితి సభ్యులు విల్లింగ్టన్, పి. మాధవన్‌పిళ్లై, భారతీయక్‌లను సమ్మానించడానికి ఇవాళ ఈసభ జరిగింది. వెనుకటి నిర్ణయం ప్రకారం ఈఉపవాసం జనవరి 6 న ప్రారంభం కావలసివుంది.

కేరళ వ్యవసాయ సంస్కరణబిల్లు అభివృద్ధినిరోధకమైనదని, ఈ బిల్లుమూలంగా కొన్ని సందర్భాలలో కౌలు దారులు తొలగింపుకు అవుతుందని, అక్షరాలా రైతులను పొలాలనుండి, ఇళ్ళనుండి వెళ్లగొట్టడానికి వీలేర్పడిందని, ఈ చట్టాన్ని రాష్ట్రప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వం అమలు జరుపకుండా ఉండాలని కోరుతూ ఈ సభలో తీర్మానం ఆమోదించారు.

ఈ చట్టం రైతులకు తీవ్రమైన దెబ్బ అని ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ విమర్శించారు.

తుంగభద్ర స్టేషన్ వద్ద నదిపై వంతెన

గవర్నర్‌కు ఆదోని ప్రజల విజ్ఞప్తి

ఆదోని, జనవరి 15: తుంగభద్ర స్టేషన్‌వద్ద నదిపై వంతెన నిర్మించిన రాజధానికి ఆదోని చాలా దగ్గర అవుతుందనీ, ఇక్కడ అధ్వాన్నంగా ఉన్న నీటి వసతి, ఆరోగ్య, రోడ్ల పరిస్థితులను బాగు పరచేందుకు తగు ఏర్పాట్లు చేయవలెనని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎన్. ఎం. నగేర్‌కు శ్రీ హెచ్. ధర్మారెడ్డి, శ్రీ టి. జి. కృష్ణమూర్తి, శ్రీ కె. రామచంద్రరావుగార్లు విజ్ఞప్తి చేశారు. వీరు ముప్పురూ క్రమంగా రోటరీ క్లబ్, వర్తకుల, న్యాయవాదుల తరఫున గవర్నర్‌కు పూలమాలలు వేశారు.

గవర్నర్ శ్రీ నగేష్ గత అదివారం ఉదయం రైలులో ఇక్కడికి రాగానే వారికి కర్నూలు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ నుద్దారి సుబ్బారెడ్డి, ఆదోని పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. సుబ్బయ్య పూల మాలలు వేసి స్వాగతం చెప్పారు. చిన్నతుంబరం గ్రామం, స్థానిక జామియా మసీదును సందర్శించి గవర్నర్ నాటి సాయంత్రం బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లారు.

(స్వ. వి.)

గుడివాడ హిందీ ప్రేమీ మండలి కార్యవర్గం

గుడివాడ, జనవరి 8: గుడివాడ హిందీ ప్రేమీ మండలి సర్వసభ్య సమావేశము ఇటీవల శ్రీ కాజ వెంకట్రామయ్య అధ్యక్షతన జరిగినది. 1964 సం. నకు క్రిందివారు నూతన కార్యవర్గమునకు ఎన్నికైనారు. శ్రీయుతులు కాజ వెంకట్రామయ్య (అధ్యక్షుడు), సేట్ గులాబ్‌చంద్, ఎం. రామారావు (ఉపాధ్యక్షులు), పి. బి. రంగస్వామి (ప్రధాన కార్యదర్శి), సి. హెచ్. కొండేశ్వరరావు (సహ కార్యదర్శి), అట్లూరి శివాచలదాసు (కోశాధికారి) మరో 8 మంది సభ్యులు ఎన్నుకోబడినారు. మిగిలిన శాఖలు పూర్తి చేయుటకు అధ్యక్షునికి అధికారము ఇవ్వబడినది. శ్రీ పి. బి. రంగస్వామి వందన సమర్పణలో సభ ముగిసినది.

(స్వ. వి.)

శ్రీ పేరక తాతయ్య షష్టిపూర్తి మహోత్సవం

చేటపాలెం, జనవరి 16: పందిళ్లపల్లి నివాసులు శ్రీ పేరక తాతయ్య షష్టిపూర్తి మహోత్సవము ఫిబ్రవరి 2 వ తేదీన ఆ గ్రామంలో జరుగును.

పేపరుమిల్లు విషయంలో ముఖ్యమంత్రి ప్రసంగం

తెన్నేటి, వావిలాల ప్రభృతుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 15: రాజమండ్రి కాగితం మిల్లులను ప్రయివేటు రంగానికి బదిలీచేసే ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకించినవారినిగూర్చి 'గాడితప్పిన వైఖరి లో' మాట్లాడినందుకు ముఖ్యమంత్రిని తీవ్రంగా విమర్శిస్తూ శాసనసభ్యులు శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, వావిలాల గోపాలకృష్ణయ్య, వి. పి. రామువారి, ఎన్. సోమయాజులు నేడిక్కడ సమష్టి ప్రకటనచేశారు.

సమష్టి ప్రకటనలో యిలా ఉన్నది:

"రాజమండ్రి పేపరు మిల్లుల అమ్మకానికి సంబంధించిన ప్రభుత్వ ప్రతిపాదనను విమర్శించిన కొందరు రు 10 లకొద్ది మొత్తానికి సైతం అమ్మడు పోవటానికి సిద్ధపడే గడ్డిపోచంటి మనుష్యులని ముఖ్యమంత్రి రాకినాడలో విమర్శించినట్లు పత్రికలలో వార్తలు వచ్చాయి. ఆయన కోపంలో ఈ మాటలను అన్నారని తెలుసును. అవి ఆయన నిర్వహిస్తున్న పదవికిగాని శాసనసభ ప్రతిష్ఠకు గాని న్యాయాన్ని చేకూర్చేవికావు. ఇటువంటి సమస్యను వాటియొక్క ప్రయోజనాలను బట్టి మాత్రమే ఆలోచించుకోవాలి. ప్రజాస్వామ్యం పనిచేయగలమార్గం అదొక్కటే. వ్యక్తిగత దూషణలు వ్యక్తిగత బలహీనతలను మాత్రం చాటువారాయి.

"ఈ సందర్భంలో ఈ విషయాలను గమనించాలి. ముఖ్యమంత్రి ఈ విషయాలను అనేకసార్లు అంగీకరించారు. (వి) ప్రభుత్వం పేపరుమిల్లులపై నిష్పక్షపాతం కాదు. పాత మిల్లులకూడా రెండేళ్లక్రితంవరకు లాభాలను చూపించాయి. ఈరెండేళ్లలోపచ్చిసరుకుకొరకు కాలాలు ప్రారంభించనికొద్దీ మిల్లులుకుళ్ళుపట్టిన పెట్టుబడిపై వడ్డీ పెరగటం, ఏదో సాకుతో మిల్లులు తయారుచేసిన సరుకుల అమ్మకాన్ని నిలిపివేయడం (బి) మిల్లులను నడపటానికి నిధుల కొరత ఉండరాదు (సి) మిల్లును లాభవంతంగా నడపగల సమర్థులు కొరవడి ఉండరాదు.

"కొత్తమిల్లు నిర్మాణానికి ఇంతవరకు రు 1.70 కోట్లను ఖర్చుపెట్టారు."

"రు 2.30 కోట్ల ఖరీదైన యంత్రపరికరాలను దిగుమతి చేసుకున్నారు. వాటిలో 2/3 వ వంతు యంత్రపరికరాలు సుమారు రెండేళ్లబట్టి ప్యాకేజిలోనే ఉంటూ ఎండకు ఎండుతూ వానకు తడుస్తూఉన్నాయి. ఈ యంత్రాల విలువ కనీసం 50 శాతం పెరిగింది."

సరియైన స్థలంకోసం కాలయాపనచేశారు. స్థలం దొరికి బెండర్లను ఆహ్వానించాక ప్రణాళికలోని మూడో టీట ఈ పెట్టుబడి సమంజసమైనదేనా అని ముఖ్యమంత్రికి సందేహాలు వచ్చాయి.

"పేపరుమిల్లులు ఎక్కడకూడా ప్రభుత్వ రంగంలో లేవనేవాదం బట్టలమిల్లులు, పంచదారమిల్లులకు కూడా వర్తిస్తుంది. బట్టలు, పంచదారమిల్లుల్లో ముఖ్యమంత్రి ఈ సామ్యమును పరికార రంగం అనే పేరుతో తిరిగి పెట్టుబడి పెట్ట గోరుతున్నారు.

"పైన చెప్పిన పరిస్థితుల్లో ముఖ్యమంత్రి అవిధంగా గాడితప్పిన ధోరణిలో మాట్లాడటం సమర్థనీయంగాలేదు. ఆయన అన్నమాటలు పరుషమైనవి అని తెచ్చినిగా కూడా ఉన్నాయి. అందుకు మేము చాలా చింతిస్తున్నాం."

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 16:

శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1. సన్నబియ్యం	75/84
2. దొడ్డుబియ్యం	55/65
3. అక్కుళ్ళబియ్యం	56/67
4. నంబరు 19 బియ్యం	55/60
5. గొటి బియ్యం	50/52
6. నెం. 24 బియ్యం	
7. ఎన్. కె. కే. బియ్యం	
8. కునుమ బియ్యం	
10. ఢిల్లీ బోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	48/50
12. దాసి జొన్నలు	39/42
13. పచ్చ జొన్నలు	37/38
14. పనుపు	140/175
15. కందులు	62/68.75
16. ఎర్రకందులు	56/61
17. పెసలు	50/62
18. మినుములు	58/64
19. లంకలు	
20. శనగలు	59/50
21. ఉలవలు	27/28
22. బెల్లము	62/70
23. మిర్చి	120/185
24. చింతపండు	35/75
25. ఉలిగడ	22/26
26. గోధుమలు	65/72
27. పిరగోధుమలు	
28. కుక్క గోధుమలు	
29. కుసుమలు	47/56
30. నువ్వులు	105/140
31. ఇలాతి వలుకు చిన్నవి	73/77
32. ఇలాతి వప్పు పెద్దది	98/100
33. ఆముదాలు	60/61.50
34. పత్తి గింజలు	37/40
35. నూనె	17.25
36. పెద్ద కందివప్పు	90/92
37. చిన్న కందివప్పు	85/88
38. పెసరవప్పు	83/85.50
39. శనగ వప్పు	78/81
40. సీస శనగ వప్పు	70/73
41. మినవప్పు	80.81

కలకత్తాలో శాంతి భద్రతల రక్షణకు ఆంధ్రపోలీసు దళం

బాధితుల పునరావాసానికి బెంగాల్ ప్రభుత్వ విశేష శ్రద్ధ

కలకత్తా, జనవరి 16:

నగరంలోనూ, జిల్లాలలోనూ గడబిడలు బాగాతగ్గిపోవటంతో రాష్ట్రప్రభుత్వం ఇప్పుడు కల్లోలాలలో కష్టనష్టాలకు గురిఅయినవారికి సహాయం చేయటంమీదా, పునరావాసం కల్పించటంమీదా దృష్టి కేంద్రీకరిస్తోంది.

కల్లోలాలకు ముందువున్న పరిస్థితులను తిరిగి ఏర్పరచటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ అన్నారు. ఉద్వాస్తులనుంచి వెళ్ళగొట్టబడిన వారికి తిరిగి ఆ ఇళ్ళు లభింపజేయటానికి ఒక ఆర్డినెన్సు జారీ కాబోతున్నట్లు కూడా ఆయన తెలిపారు.

నగరంలో భద్రతా ఏర్పాట్లు మరింత కట్టుదిట్టం చేయబడుతున్నవనీ, రాజస్థాన్ నుంచి సాయుధ పోలీసుదళం ఒకటి అప్పుడే వచ్చిందనీ, ఆంధ్రప్రదేశ్ నుంచి అటువంటి దళం ఒకటి ఇవ్వాళ వస్తున్నదనీ కూడా ఆయన అన్నారు.

గవర్నర్ కుమారి పద్మజానాయుడు బాధితుల సహాయార్థం ఒక నిధిని ఏర్పాటుచేయ సంకల్పించి, దానికి విరివిగా విరాళాలివ్వాలని ప్రజలకు ఒక విజ్ఞప్తిచేశారు.

గవర్నర్ నిన్న ఈ బాధితులున్న చాలా శిబిరాలకువెళ్ళి చూశారు. ఆమె సల్టోడె తూర్పు కలకత్తాలోని కొత్తతంగ్రా బస్తీ వాస్తవ్యులు 187 మంది ఈ శిబిరాలనుంచి స్వంతఇళ్ళకు వెళ్ళారు.

తూర్పు కలకత్తాలో జేవియా ఘట్ పోలీసుస్టేషన్ వద్ద బిరాణావేసిన సుమారు 6 వేలమందిలో 5500 మంది కూడా వారివారి ఇళ్ళకు తిరిగి వెళ్ళినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

నిన్న 87,600 మందికి వారంలోపలకు కేటాయించే ఆహారపదార్థాలు 43 కేంద్రాలద్వారా పంపిణీ చేయబడినాయి. మరొక 13,445 మందికి 13 కేంద్రాలద్వారా వండిన ఆహారం పంచిపెట్టారు. పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం అత్యవసర ఆహారపదార్థాలు పంచిపెట్టేందుకు 12 కేంద్రాలు ఏర్పాటు చేసింది.

గడబిడల సమయంలో నగరంలో 3473 మంది, 24 పరగణాలు, నదియా, హావురా జిల్లాలలో 4,500 మంది అరెస్టుచేయబడినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. శ్రీ సేన్ నిన్న తూర్పుప్రాంత సేనాపతి లెఫ్టినెంట్ జనరల్ టి. బి. హెండర్సన్‌బ్రూక్స్‌తో పరిస్థితి చర్చించారు. కొన్ని ప్రాంతాలలో బుర్కాలువేసుకున్న ముస్లిమ్‌స్త్రీలు నిర్భయంగా తిరుగాడుతూ వుండటం తాము చూసినట్లు ఆసేనాని ముఖ్యమంత్రికి చెప్పారట.

ఆసేనాని పత్రికావిలేఖర్లతో మాట్లాడుతూ ఇట్లా అన్నారు: నగరంలో 8 ప్రాంతాలలో శాంతిభద్రతలబాధ్యత సైన్యానికి అప్పగించారు. భగవంతుని దయవల్ల పరిస్థితి ఎంతో మెరుగయింది. ముస్లిములూ, హిందువులూ వారివారి దుకాణాలు తెరుస్తూ వుండటం చూశాను. గడచిన పక్షం రోజులలో జరిగిన సంఘటనలవంటివి గూండాలకుతప్ప మరెవరికీ ప్రయోజనకరంకావని విజ్ఞులగల వారంతా గ్రహించారు.

జననష్టం వివరాలు

గత శుక్రవారం లగాయతు మొన్నటి వరకూ కలకత్తాలో కొట్లాటలవల్లా, పోలీసు కాల్పులవల్లా 88 మంది హతులయినట్లు ముఖ్యమంత్రి శ్రీ సేన్ రాత్రి చెప్పారు. గాయపడినవారి సంఖ్య 508. జిల్లాలలో 75 మంది చనిపోయారు. 128 మంది గాయపడ్డారు.

నిన్నటిరోజున మొత్తంమీద 5 సంఘటనలు మాత్రమే జరిగినట్లు తెలిసింది. వీటిలో 4 వాట్‌గంజి, మానిక్‌తలా పోలీసు స్టేషన్ ప్రాంతాలలో జరిగాయి. ఒకచోట ఒక ముస్లిం బస్తీకి చెందిన దుండగులు కొందరు ఒక బారికా పాఠశాలమీదికి ఒక టపాకాయను విసిరారు. ఆ పాఠశాల వసమనిషికి దెబ్బతగిలింది. ఈ సంఘటనల సందర్భంలో 10 మందిని అరెస్టు చేశారు.

ఉత్తర కలకత్తాలోని బెల్‌గాచియాలో పోలీసులు ఒక మసీదునుంచి ఒక పిస్తోలును, ఒక రివాల్వరునూ, రెండు తుపాకులనూ, 62 తూటాలనూ, కొన్ని రసాయన పదార్థాలనూ స్వాధీనం చేసుకొన్నారు. అక్కడవున్న 12 మందిని అరెస్టు చేశారు. మసీదులోనుంచి కాల్పులు జరిగినట్లు తెలియగా పోలీసులువెళ్ళి సోదా చేశారు.

నిన్న తార్‌తలాలో రాత్రి 10 గంటల వుంచి తెల్లవారుజామున 5 వరకూ, మిగతా ప్రాంతాలలో సాయంత్రం 5 గంటలనుంచి ప్రొద్దున 7 గంటలవరకూ కర్ఫ్యూ అమలు చేశారు. కొత్తగా ఎక్కడా కర్ఫ్యూ అమలు చేయలేదు.

7 గురు ముస్లిములకు గవర్నరు ఆతిథ్యం

కొట్లాటల్లో గాయపడి, నిన్ననే ఆస్పత్రి నుంచి విడుదలైన 7 గురు ముస్లిములు ఇవ్వాళ రాజభవన్‌లో గవర్నరు అతిథులుగా వున్నారు. వీరు బాగా కోలుకొనేవరకూ రాజభవన్‌లోనే వుంటారనీ, వీరికిగాను గవర్నరు సకల సదుపాయాలూ గల ఒక విశాలమైన గదిని ప్రత్యేకించారనీ బాగా నయమైన తర్వాత వీరిని వంత ఇళ్ళకు పంపుతారని ముఖ్యమంత్రి శ్రీ సేన్ చెప్పారు.

కాశ్మీర్ ప్రధాని సూచన

కలకత్తాలోనూ, ఇతర ప్రదేశాలలోనూ కత్తులాటలు జరిగినచోట్ల సత్వరతా సామరస్యాలు వెల్లివెత్తటంలో ఉడుతాభక్తిగా తోడ్పడేందుకు కాశ్మీర్ ప్రభుత్వోద్యోగులనూ, సేవల్ కార్పొరేషన్సు వలంటీర్లనూ పంపగలమని కాశ్మీర్ ప్రధాని శ్రీ షంసుద్దీన్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రికి సూచించారు.

ఈ విషయాన్ని శ్రీ షంసుద్దీనే అనంతవాగ్‌లో జరిగిన ఒక సభలో బయటపెట్టారు. సేవల్ కార్పొరేషన్సు వలంటీర్లు హిందూ-ముస్లిం-సిక్కు సభ్యతగురించి కలకత్తా నగర వీథులలో ప్రచారం చేస్తారని శ్రీ షంసుద్దీన్ అన్నారు.

అలీగఢ్‌లో 144 వ సెక్షన్

తూర్పు పాకిస్తాన్‌లో కల్లోలాలు, వాటికి ప్రతిగా పశ్చిమ బెంగాల్‌లో జరిగిన గడబిడలు పాకుగా పేనుకొని సంఘ వ్యతిరేకశక్తులు ఇక్కడ కూడా శాంతికి భంగంకలిగించ ప్రయత్నించవచ్చుననే అనుమానంతో అలీగఢ్‌జిల్లా అదనపు మేజిస్ట్రేటు జిల్లాఅంతటా 144 వసెక్షన్ క్రింద నిషేధపుత్తరువును అమలుజరిపారు.

ప్రముఖ పౌరులను సమావేశపరిచి, శాంతికి భంగకలగకుండా చేయటానికి వారిసలహాలను కూడా తీసుకొన్నారు. అధికారులు అప్రమత్తులై వున్నారనీ, ఎటువంటి అకార్యమూ జరగనివ్వరనీ ఆయన అన్నారు.

సోవియట్ నౌకలకు అనుమతి నిరాకరణ

పెరూ ప్రభుత్వ చర్య

లీమా, జనవరి 14: కక్కెర తీసుకువెళ్ళడానికి వచ్చిన కొన్ని సోవియట్ నౌకలకు పెరూ ప్రభుత్వం అనుమతి నిరాకరించటంతో, ఆ నౌకలు నేడు ఉత్తర పెరూలోని బౌనెక్వీ రేవు విడిచి వెళ్ళిపోయాయి.

ఇటలీకి ఎగుమతిచేయడానికి ఈ చక్కెర ఉద్దేశించబడిందనీ, దీనిని తీసుకు వెళ్ళేందుకు "కావలసిన నౌకలు" పెరూ నౌకాసంస్థకు కలవనీ ప్రభుత్వ ప్రకటన పేర్కొన్నది.

ఈ "రహస్య" లావాదేవీకి పూనుకున్న వారిని శిక్షించేందుకు చర్యలు తీసుకొనటం జరుగుతుందని పెరూ ప్రభుత్వం ఇంతకు మునుపు తెల్పింది.

వియత్‌నాంలో అమెరికా సేనాని

సైగాన్, జనవరి 14: వియత్‌నాంలోఅమెరికా సైనిక సహాయవర్గం సేనానిగా జనరల్ విలియం వెస్ట్‌మోర్‌లాండ్ నియమించబడినారు

జెకోస్లవాకియా న్యాయశాఖమంత్రి డా॥ అలాయిస్ న్యూమన్ ఢిల్లీకి రాగానే గాంధి సమాధి దర్శించి పూలమాల వుంచారు. భారత న్యాయశాఖమంత్రి శ్రీ సేన్ ప్రక్కన వున్నారు.

కాశ్మీర్‌లో జనవాక్యాన్ని కోరే హక్కు పాక్‌కులేదు

భుట్టో విధానాన్ని విమర్శిస్తూ బేరూట్ పత్రిక విశదీకరణ

న్యూఢిల్లీ, జనవరి 15: తన ప్రజలకే ప్రజాస్వామ్యపు హక్కులను ఇవ్వని పాకిస్తాన్ ప్రభుత్వం కాశ్మీర్‌లో జనవాక్యాన్ని కోరడం అసమంజసంగా వున్నదని, అట్లా కోరేహక్కు ఆ దేశానికి లేదని బీరూట్ ముస్లిం పత్రిక "అల్-హవాదెత్" వ్రాసింది.

కాశ్మీర్ సమస్యలో అరబ్బులు పాకిస్తాన్‌ను బలపరచడం లేదని పాక్ విదేశాంగమంత్రి బీరూట్‌లోచేస్తున్న విమర్శనుగూర్చి వ్యాఖ్యానిస్తూ ఈ పత్రిక ఇంకా ఇట్లా వ్రాసింది:

"హక్కు అన్నది వ్యాపారపు వస్తువుకాదు. పాలస్తీనా వ్యవహారంలో పాకిస్తాన్ అరబ్బులను ఇబ్బందుపెట్టినది గనుక, అరబ్బులు కాశ్మీర్ వ్యవహారంలో పాకిస్తాన్‌ను బలపరచాలనికూడా లేదు.

'అదీగాక అరబ్బులపట్ల పాకిస్తాన్ వైఖరి గౌరవప్రదమైందిగాలేదు. సూయెజ్ ఆలేదియాకు పాకిస్తాన్ ఆయుధాలు ఇచ్చింది. "సెంటో"లో సభ్యత్వం పొందివుంది. ఈ "సెంటో" అరబ్బుల క్షేమంకోసం ఏర్పడిందికాదు."

కాశ్మీర్ సమస్య చరిత్రను సమీక్షిస్తూ కాశ్మీర్‌పై కొందజాతి ప్రజలు దాడిచేయడం చేత, భారతదేశం కాశ్మీర్ మహారాజును ఆదుకోవలసివచ్చింది అని ఈ పత్రిక విశదం చేసింది.

జనవాక్యాన్ని భారతదేశం ఎందుకు ఆమోదించలేకపోతున్నదీగూడా ఈ పత్రిక వివరించింది. "భారతదేశం మతంతో సంబంధంలేని లౌకిక రాజ్యం. కాశ్మీర్‌లో ముస్లిములు అధిక సంఖ్యాకులుగా వున్నారు. అందువల్ల అక్కడ మతప్రాతిపదికను జనవాక్యాన్ని జరిపిస్తే, అల్పసంఖ్యాకులకు పెద్దసమస్య ఏర్పడుతుంది. అదీ గాక ఈ జనవాక్యం కోరిక ఒక ప్రజాస్వామ్యరాజ్యంనుంచి వచ్చివున్నట్లయితే, దానిని ఆమోదించడం సాధ్యమయ్యేదికాని పాకిస్తాన్‌లో ప్రజలకే ప్రజాస్వామ్యపు హక్కులులేవు. వారికే తమ అభిప్రాయాలను చెప్పకోగల స్వేచ్ఛలేదు. అందువల్లగూడా భారతదేశం ఈ జనవాక్యం ప్రతిపాదనను అంగీకరించలేకపోతున్నది.

మైసూరు కాలేజి విద్యార్థుల సమ్మె విరమణ

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, జనవరి 16: 1960-61 నాటి కాలేజి ఫీజులనే పునరుద్ధరిస్తూ మైసూరు ప్రభుత్వము నిర్ణయించినందున, నిన్నరాత్రినుండి కాలేజి విద్యార్థులు 35 రోజులుగా సాగిస్తున్న సమ్మెను విరమించారు. సమ్మెకు సంబంధించిన ఆందోళన కార్యక్రమాలనన్నిటినీ విరమించవలసిందిగా విద్యార్థులను కోరుతూ మైసూరు విశ్వవిద్యాలయ విద్యార్థుల కార్యావరణ సంఘం నిన్నరాత్రి ప్రకటించింది.

గత ఏడాది మైసూరు ప్రభుత్వము కాలేజి ఫీజులను పెంచివుండినది.

మైసూరు ప్రభుత్వ నిర్ణయము ప్రకారము ఈ ఏడాది మాత్రము మైసూరు, కర్నాటక విశ్వవిద్యాలయాల ప్రాంతాల కాలేజి విద్యార్థులు 1960-61 నాటి కాలేజి ఫీజులు మాత్రమే చెల్లించవలసి వుంటుంది.

కాళాశాల ఫీజులు, విద్యార్థులలో క్రమశిక్షణతో సహా తత్సంబంధ విషయాలను పరిశీలించేందుకు ఒక సంఘం నియమించబడుతుందనీ, ఏప్రిల్ లోగా ఈ సంఘం తన నివేదికను సమర్పిస్తుందనీ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప పత్రికా విలేకరులకు చెప్పారు.

నెహ్రూకు ఆహ్వానం

మార్చిమాసములో వచ్చి నందికొండలలో విశ్రాంతి తీసుకోవలసిందిగా ప్రధాని నెహ్రూను ఆహ్వానించామని శ్రీ నిజలింగప్ప చెప్పారు. త్వరగా శ్రీ నెహ్రూ కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు.

"జవహర్లాల్ నెహ్రూ బుక్ బ్యాంకు"

బెంగుళూరు, జనవరి 16: ఉన్నతవిద్య నభ్యసిస్తున్న విద్యార్థులుపరీక్షలలో ఉత్తీర్ణులయ్యేందుకు వీలుగా వారికి పాఠ్యపుస్తకాలు సమకూర్చడంలోపాటు ఆధునిక సాంకేతిక విజ్ఞాన శాస్త్రాభివృద్ధికూడా తెలిసివచ్చేట్టు చేయడం అవసరమని ప్రణాళిక సంఘసభ్యుడు శ్రీ॥ ఎం. ఎస్. థాకర్ చెప్పారు.

స్థానిక "రామనారాయణ్ చల్లారామ్ అండ్ సన్స్ చారిటబుల్ ట్రస్ట్"వారు ప్రధాని నెహ్రూపేర ఏర్పాటుచేసిన "జవహర్లాల్‌నెహ్రూ బుక్‌బ్యాంకు"కు నిన్న ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ॥ థాకర్ ఇంకా యిలా చెప్పారు: మూడవ ప్రణాళికా కాలంలోనికూడా దేశంలో నిర్బంధ ప్రాథమికవిద్య, సెకండరీవిద్య, ఉన్నత విద్యాసమయంలో విద్యాభివృద్ధి కార్యక్రమాలు అసంపూర్తిగానే వుంటాయి. దేశంలో పాఠ్యపుస్తకాల రచనకు పాత్రుణ్ణులు, రచయితలు ఉత్సాహాన్ని కనబరచటంలేదని తలుస్తాను. పాఠకులకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అభివృద్ధిచేసే విషయంలో సహాయం చేయవలసిందిగా భారత ప్రభుత్వానికి, ప్రణాళికా సంఘానికి విన్నవించేందుకు ప్రయత్నిస్తాను."

ఈ సందర్భంగా జరిగిన సభకు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అధ్యక్షత వహించారు. ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్, మహారాష్ట్రగవర్నర్ శ్రీ మరి విజయరామ్, కేంద్రమంత్రులు శ్రీ చాగ్లా, శ్రీ వై. బి. చవన్, శ్రీ దాసప్ప గార్లు శుభసందేశాలు పంపారు.

పరిశ్రమల వృద్ధికి తగిన వాతావరణం అవసరం

శ్రీ లాల్ బహదూర్ వివరణ: విశాఖపట్నం ప్లాస్టిక్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన

విశాఖపట్టణం, జనవరి 15: పారిశ్రామికాభివృద్ధికి కార్మిక జనాన్ని ఉపయోగించుకోవడం క్రమంగా అంతరిస్తుందేమోనన్న ఆందోళనను మాజీ దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వెల్లడించారు.

ఇక్కడికి సమీపంలోని ములుగడ్డ గ్రామంవద్ద 'సెల్యూలోస్ ఎసిటేట్ ఫ్యాక్టరీ'కి మొదటి శంకుస్థాపనచేసిన సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు సమ్మెలు వగైరా చేయటాన్నిగూర్చి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి హెచ్చరించారు.

అయన ఇంకా యిలా అన్నారు: దక్షిణాదిన సమ్మెలు వగైరా చాలా జరుగుతున్నట్లు కన్పడుతుంది. ఏమైనప్పటికీ పరిశ్రమలు అభివృద్ధిచెందాలంటే మంచి వాతావరణముండాలి. యాజమాన్యాలవారికీ, కార్మికులకుమధ్య స్నేహసంబంధాలుండటము ముఖ్యము.

దేశంలో ఇప్పుడు ప్లాస్టిక్ పరిశ్రమ చాలా అభివృద్ధిచెందినది. ఈ ప్లాస్టిక్ పరిశ్రమ విషయంలో భారత్ వెనుకబడరాదు. ఇంజనీరింగ్ పరిశ్రమలోకూడా ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగించబడుతున్నాయి. అందుచేత భారతప్రభుత్వము ప్లాస్టిక్‌పరిశ్రమకు తగిన సహాయం చేసింది. ఋణవసతులు కల్పించింది. ప్లాస్టిక్‌వస్తువుల ఎగుమతులకు ప్రోత్సాహాలు కూడా కల్పించింది. నాణ్యమైన సరకులను విదేశాల పోటీదృష్ట్యా వ్యాయమైన ధరలకు అభిచేట్టుగా ఉత్పత్తిచేసే బాధ్యత పరిశ్రమపై వుంది.

1961-62 లో ప్లాస్టిక్ వస్తువులు రు 76 లక్షల చేరకు ఎగుమతి అయ్యాయి. 62-63 లో ఈ ఎగుమతులు రు 1 కోటి విలువకు పెరిగాయి. 1963-64 లో రు2½ కోట్ల విలువకు ఈ ప్లాస్టిక్‌వస్తువులు ఎగుమతి చేయాలని నిర్ణయించబడినది.

పెట్రోలియం సంస్థలవారు, పరిశోధనాధ్యయనాల విషయంలో సహాయంచేసి, తద్వారా గడించిన పరిజ్ఞానాన్ని ప్రభుత్వరంగం సంస్థలకు కూడా లభింపజేయాలి.

దేశంలో పెట్రోలు దండిగావున్నది. పెట్రోలు సంబంధమైన రసాయనాల (పెట్రో కెమికల్స్) పైపరిశోధన ప్రయోగాలు జరిపితే, ప్లాస్టిక్ పరిశ్రమకు అదనపు ప్రోత్సాహం లభిస్తుంది.

ములుగడ్డ సెల్యూలోస్ ఎసిటేట్ ఫ్యాక్టరీలో 600 నుంచి 1000 మంది వరకు మాత్రమే పనిచేస్తుంటారని చెప్పారు. దీన్నిబట్టిచూస్తే పారిశ్రామికాభివృద్ధికి కార్మిక జనాన్ని ఉపయోగించుకోవటం క్రమంగా అంతరిస్తుందేమోనని ఆందోళన కలుగుతున్నది.

ములుగడ్డ నెలకొల్పుతున్న "సెల్యూలోస్ ఎసిటేట్ ఫ్యాక్టరీ" ప్రారంభదశలో 100 ఎకరాలభూమి తీసుకోవటం జరిగింది. మరికొంత భూమి తీసుకోవటం జరుగుతున్నది. పారిశ్రామికంగా విశాఖపట్నం లభివృద్ధిలో ఈ ఫ్యాక్టరీ ఒకమైలురాయి. ఈస్ట్ ఆంగ్లియా ప్లాస్టిక్ కంపెనీవారు రు 6 కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్న ఈ ప్లాస్టిక్ ఫ్యాక్టరీ సాలీనా 2400 టన్నుల సెల్యూలోస్ ఎసిటేట్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఫ్యాక్టరీ స్థాపనకు రు 2.9 కోట్లు విదేశీద్రవ్యం ఖర్చు అవుతుంది.

ఫ్యాక్టరీ శంకుస్థాపనోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, పరిశ్రమల మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, స్వయపాలనశాఖ మంత్రి శ్రీ బజరాజురెడ్డి, విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు గార్లు వచ్చారు. శ్రీ శాస్త్రి, మంత్రులు శ్రీ డి. ఎస్. మిత్రా తదితరులు హాజరై, చౌధరి స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ, ప్లాస్టిక్ కార్మిక జనాన్ని, నిపుణులను ఈ ఫ్యాక్టరీలో పనిచేసేందుకు ఎక్కువగా తీసుకోవలసిందని ఫ్యాక్టరీ యాజమాన్యం వారికి విజ్ఞప్తి చేశారు. పారిశ్రామిక చేతలు జడుసుకుంటున్న వ్యవహరించవద్దని కార్మికులను, కార్మిక నాయకులను హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా చాలా పరిశ్రమలు నెలకొల్పబడేట్టుగా తగిన వాతావరణాన్ని కల్పించేందుకు తోడ్పడవలసిందిగా కోరారు.

స్వ. వి.

పాకిస్తాన్ మూడవ పంచవర్ష ప్రణాళిక

4950 కోట్ల రూపాయలు మదుపుకు నిర్ణయం

కరాచి, జనవరి 15: పాకిస్తాన్ మూడవ పంచవర్ష ప్రణాళికకు (1965-70) మొత్తం 4950 కోట్ల రూపాయలు మదుపు పెట్టాలని జాతీయ ఆర్థిక మండలి నిర్ణయించింది.

ఈ మండలి సమావేశం అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అధ్యక్షతన నిన్న మొన్నా జరిగింది. ఇంటా బయటా లభించే సాధన సంపదను సమగ్రంగా పరిశీలించినమీదట 'నికరం'గా ఎంత మదుపు పెట్టవలసిందీ నిర్ణయించుకోవాలని కూడా ఈ మండలి నిశ్చయించింది.

ఇప్పుడు నిర్ణయించిన మొత్తంలో 2550 కోట్లు తూర్పు పాకిస్తానులోనూ, 2400 కోట్లు పశ్చిమ పాకిస్తానులోను ఖర్చుపెట్టాలని ఉద్దేశించారు; ప్రణాళిక ప్రధాన లక్ష్యం జాతీయాదాయం 30 శాతం పెరిగేటట్లు చూడటం. మరొక ముఖ్యలక్ష్యం 50 లక్షల ఉద్యోగాలను అదనంగా కల్పించటం.

పి. సి. సి. కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, జనవరి 15: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గము జనవరి 17 న ముఖ్యమంత్రి నివాసము 'గ్రీన్‌లాండ్స్'లో సమావేశమవుతుంది. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య రేపు కృష్ణా జిల్లా నుండి తిరిగి వస్తున్నారు. వచ్చిన వెంటనే వారు సంస్థ ఎన్నికలు గూర్చి కార్యవర్గ సభ్యులతోనూ, ఇతరులతోనూ చర్చిస్తారు.

ఫిబ్రవరిలోగా రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికలు

కార్యదర్శి చొక్కారావు ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 15: ఫిబ్రవరి మాసం ఆఖరయ్యేలోగానే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి సంబంధించిన వ్యవస్థాగత ఎన్నికలను పూర్తిచేయాలని సంకల్పించినట్టు కార్యదర్శి శ్రీ జె. చొక్కారావు నేడిక్కడ వెల్లడిచేశారు. ఫిబ్రవరి ఆఖరులో శాసనసభ బడ్జెటు సమావేశాన్ని ఏర్పాటు చేస్తారని అనుకుంటున్నారు. శ్రీ చొక్కారావు భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభలో పాల్గొని తిరిగి రాజధానిని చేరుకున్నారు.

ఈ ఎన్నికల కాలమాన పట్టిక కనుపూర్తి చేయటానికి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం కార్యవర్గం జనవరి 17 వ తేదీన హైదరాబాదులో సమావేశమవుతుందని, ప్రదేశ్ ఎన్నికల అధికారి శ్రీ ఎం. వి. కృష్ణప్ప (మైసూరు రివెన్యూ మంత్రి) కూడా సమావేశంలో పాల్గొంటారని శ్రీ చొక్కారావు తెల్పారు.

ఈ ఎన్నికలు 1961 సభ్యత్వం ప్రాతిపదికపై జరుగుతాయా అని సభ్యులు చేసిన దర్యాప్తులకు సమాధానం యిస్తూ ఆయన ఇంతవరకు కాంగ్రెసు ఎన్నికలు జరగని కొన్ని చోట్ల వాటిని పాతకాంగ్రెసు నియమావళి ప్రకారం, 1961 సభ్యత్వపట్టికప్రాతిపదికగా జరపాలని భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభ నిశ్చయించిందని తెల్పారు. అందువల్ల మన రాష్ట్రంలో కూడా వ్యవస్థాగత ఎన్నికలు 1961 సభ్యత్వం ప్రాతిపదికపై పాత కాంగ్రెసు నియమావళి ననుసరించి మాత్రమే జరుగుతాయని, కొత్తగా ఏర్పాటుచేసిన నియమావళి ఈ ఎన్నికలు పూర్తిఅయిన వెనుక మాత్రమే అమలులోనికి వస్తుందని అయన వెల్లడిచేశారు.

ప్రధాని నెహ్రూ స్వస్థత

ముఖ్యమంత్రి హర్షం

కాకినాడ, జనవరి 15: ప్రధాని నెహ్రూ త్వరగా స్వస్థత పొందినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి తమ సంతోషాన్ని వెల్లడించారు.

మొన్న ఇక్కడ టౌను హాలులో జరిగిన సభలో ప్రసంగిస్తూ, శౌరీరకంగా శ్రీ నెహ్రూ అస్వస్థులుగా ఉన్నప్పటికీ, తమ పదవీ వ్యవహారాలను చూచేందుకు మానసికంగా బాగున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

పంజిమ్, జనవరి 15: గోవా శాసనసభ ఉప సభాపతిగా శ్రీ అచ్యుత్ కాశీనాథ్ ఉప్‌గాంకర్ ఎన్నిక అయినారు. ఈయన మహారాష్ట్రవాది గోమంతక్ పక్షంవారు. ఈయనకు ఎవ్వరూ పోటీలేదు.

నిరుపయోగమైన పశువుల నిర్మూలన

పుల్లారెడ్డి సలహా

హైదరాబాద్, జనవరి 13: నిరుపయోగమైన పశువుల నిర్మూలనకు ఏదైనా శీఘ్రమార్గము కనిపెట్టాలని, వీటివలన మేత నష్టమేగాక, వ్యవసాయదారుల జీవనవనరులు, తగ్గుతోందని అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనములోనూ ఏర్పాటుచేసిన పశు ప్రదర్శనములో గెలుపొందిన వారికి బహుమతులు ఇస్తూ, మాజీ రక్షణ కార్యదర్శి శ్రీ ఒ. పుల్లారెడ్డి చెప్పారు.

"భారతదేశములో సూటికి 40 పశువులు నిరుపయోగమైనవని, వీని నిర్మూలనకు మూడవపంచవర్ష ప్రణాళికలో నమ్మకాలు అభివృద్ధికి ఆటంకము గాకూడదనీ" శ్రీ పుల్లారెడ్డి అన్నారు.

అంతకుముందు జిల్లా వెటర్నరీ ఆఫీసరు డాక్టర్ అహమ్మదుద్దీన్ మహమ్మద్ నివేదికలో ప్రపంచ పశు సంపదలో వాల్గవ వంతు భారత దేశములో ఉన్నప్పటికీ, పాల వాడకము తలసరి 4.6 ఔన్సులు మాత్రమేనని, ఇది ప్రపంచములో కల్లా ఎక్కువ అని చెప్పారు.

పశు గణాభివృద్ధి డివ్యూటీ డైరెక్టరు డా. ఎ. సూర్యప్రకాశరావు స్వాగతోపన్యాసములో జాతీయ ఆదాయంలో వాల్గవ వంతు పశువుల ద్వారా లభిస్తోందన్నారు.

గెలుపొందిన 72 మందికి శ్రీ పుల్లారెడ్డి బహుమతులు పంచిపెట్టారు. బహుమతుల విలువ రు. 5 నుండి 25 వరకు ఉంది. ప్రదర్శనములో 370 పశువులు పాల్గొన్నాయి.

ప్రదర్శన సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ రంజిత్‌సింగ్ వందన సమర్పణ చేశారు.

షార్టుహాండ్ రైటర్ల సమావేశం

హైదరాబాద్, జనవరి 13: ప్రభుత్వ వాణిజ్య పాటశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యాన నిన్న సైఫ్. యం. ఐ. ఎస్. హాల్లో జరిగిన సమావేశములో ఆంధ్రప్రదేశ్ షార్టుహాండ్ రైటర్ల సంఘం ఏర్పాటు చేయాలని నిశ్చయించారు.

రిటైరు సాంఘిక సంక్షేమ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ గజరాజ్‌తో సహా 11 మందితో ఒక ఆడ్‌హాక్ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సంస్థను ప్రతినిధి సంస్థగా చేసే నిమిత్తము జిల్లాలనుండి అయిదుగురిని సభ్యులుగా చేర్చుకోవాలని సంకల్పించారు.

భారతీయ ఆర్థిక వ్యవహారాల సంస్థ డైరెక్టరు శ్రీ ఎస్. ఎ. అయ్యర్ మహా సభను ప్రారంభిస్తూ, పత్రికా రచయితలకు షార్టుహాండ్ రావడము అవసరమని చెప్పారు.

పత్రికా విలేఖరుల సమితి అధ్యక్షుడు శ్రీ సి. వి. హెచ్. రావు మాట్లాడారు. శ్రీ మాధవరావు స్వాగతము చెప్పారు. శ్రీ పి. రామచంద్రరావు సందేశాలు చదివి వినిపించారు. సమావేశకర్త శ్రీ డి. హెచ్. రుక్మాజీరావు నివేదిక సమర్పించారు.

భూమి శిస్తు బకాయిలు

రైతులు చెల్లించినా రికార్డుచేయని వైనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 15: రైతులు భూమిశిస్తు బకాయిలు, తక్కావీ ఋణాలను చెల్లించినప్పుడు గ్రామాధికారులు వారికి రసీదులు యిచ్చినప్పటికీ గ్రామ ఖాతాపుస్తకాలలో వాటిని నమోదుచేయకుండా ఉంచుతున్న సందర్భాలపై దర్యాప్తు జరపాలని కోరుతూ శ్రీరాం గోపాల్‌రెడ్డి ఎం. ఎల్. ఏ. ప్రభుత్వానికి విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

ఆయన ఇటీవల నిజామాబాదు జిల్లాలోని అనేక గ్రామాలలో పర్యటించారు. ఆ సమయంలో ఆయనకు రైతులు ఈ విషయాన్ని విన్నవించుకున్నారు.

గ్రామాధికారులు యిచ్చే రసీదులకు తోడు రైతులకు వారు సొమ్ముచెల్లించిన వివరాలను తహసీల్ రికార్డులలో వ్రాసుకున్నట్టు తహసీల్ అధికారులు వ్రాతమూలకంగా తెలియజేయాలని శ్రీ రెడ్డి సూచించారు.

తహసీల్ కార్యాలయంనుండి నిర్ధారణ రసీదులను యిస్తేచే విషయాన్ని ఆలోచించాలని, ఇటువంటి పద్ధతి తహసీలాశాలో ఉన్నదని ఆయన విజ్ఞప్తిపత్రంలో పేర్కొన్నారు.

ట్రాక్టర్ల తయారీకి అదనపు లైసెన్సులు

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 14: వ్యవసాయావసరాలకు కావలసినట్టే ట్రాక్టర్ల తయారీకి అదనంగా లైసెన్సులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. తక్కువ అశ్వశక్తికల ట్రాక్టర్లు-10-18 అశ్వశక్తికలవి-తయారుచేసే పథకాలకు ప్రాధాన్యం ఇవ్వటం జరుగుతుంది.

ఇటీవల ట్రాక్టర్ల పరిశ్రమగూర్చి జరిపిన దర్యాప్తులో, ల

గండుల పంచాంగం

శ్రీ శోభకృత్తు సం॥ మాఘ శుద్ధ తదియ

1964 సం॥ జనవరి 17 శుక్రవారం
శు॥ తదియ రా. 3-47; ధనిష్ఠ రా. 10-36; వర్జ్యం తె. 5-53 ల. శు॥ చవితి జనవరి 18 శనివారం శ॥ చవితి రా. 3-24; శతభిషం రా.10-54; శేష వర్జ్యం 7-30 ఉ; వర్జ్యం తె. 5-16 ల.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరుంకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృత్తు సం॥ మాఘ శుద్ధ తదియ శుక్రవారం

దృఢ వైఖరి

కలకత్తాలో, దాని పరిసరాల్లో ప్రారంభమైన అల్లర్లనుఅణచివేసిశాంతిభద్రతలు స్థాపించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ చాలా జాగ్రత్తగాను, దృఢంగాను వ్యవహరించాయి; కఠినంగా కూడా వ్యవహరించాయి. ఒక విష లక్షణం పుట్టకూడదేగాని, పుట్టిందో దానిని వెంటనే తుడిచివెయ్యాలి; లేకుంటే, అది శరీరం అంతటికి నాశనం చేసినట్లే, రాజ్యాంగ వ్యవస్థను కూడా నాశనంచేస్తుంది. అందువల్లనే ఇటు కాశ్మీర్‌లో అటు కలకత్తాలోను, తదితర ప్రాంతాలలోను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానం ఎంతైనా యోగ్యంగాను,అతిసమర్థంగాను వుంది.

ఇందుకు కాశ్మీర్ అధికారులను, పశ్చిమ బెంగాల్ అధికారులను, ముఖ్యంగా ముఖ్యమంత్రి శ్రీ సేన్‌ను అభినందించవలసివున్నది; శ్రీ నందా ప్రదర్శించిన దృఢ వైఖరికి కూడా హర్షించవలసి వున్నది. పశ్చిమ బెంగాల్ అల్లర్ల విషయంలో శ్రీ నందా చాలాపట్టుదలతో వ్యవహరించారు. ఆయన దేశీయాంగమంత్రి అయిన తర్వాత ఎదుర్కొనవలసివచ్చిన అతిగడ్డు సమస్యలలో ఇది ఒకటి; దీనిని ఆయన చాకచక్యంతో, ధైర్యంతో ఎదుర్కొన్నారు. ఇప్పుడు కలకత్తా మొదలైన చోట్ల జరిగిన అల్లర్లకు, తూర్పు పాకిస్తాన్‌లో జరిగిన అల్లర్లేగాక, పాకిస్తాన్ అధికారులు, పత్రికలు పవిత్ర కేశం విషయమై సాగించిన విపరీత విష్ప్రచారం కూడా కారణమని వేరే చెప్పవలసిన పనిలేదు; మత సామరస్యాలను రెచ్చగొట్టడం, మనుష్యులలో అతిసీచమైన ఉద్రేకాలనుప్రకోపింపచేయడం పాకిస్తాన్‌కు లక్షణం అయిపోయింది. అందువల్ల వారు అక్కడ ఏమి సాధించదలచుకున్నారన్నది వేరే విషయం; పాకిస్తాన్‌లో అల్ప సంఖ్యాకులకు నిల్వ నీడ లేకుండా పోతున్న పరిస్థితి ఏర్పడబోతున్నది. వారి ధన ప్రాణ మానాలకు భద్రతలేని అవస్థ తయారవుతున్నది. ఒక మూల అల్ప సంఖ్యాకులను రక్షించడం తమ బాధ్యత అనుకూలే పాకిస్తాన్ అధికారులు ఈ రక్షణ నిర్వహించడానికి అనువైన పద్ధతులను ఏర్పరచకుండా వారిని ఉద్రేకపరుస్తున్నారు.

అయితే ఈ వ్యవహారాన్ని గురించి భారత దేశంగాని, భారత ప్రజలుగాని ఉద్రేకం చెంది లాభం లేదు. అసలు సమస్య ఏమిటో నిదానంగా ఆలోచించుకోవాలి. ఇప్పుడు ఈ అల్లర్లు చెలరేగినా ఇందుకు పవిత్ర కేశం, ఘుల్నా, జెస్సోర్ అల్లర్లు అన్నవి నిమిత్త కారణాలు మాత్రమే; అసలైన కారణం వేరే వుంది. అది భారత పాకిస్తాన్‌ల మధ్య 16 సంవత్సరాలుగానలుగుతున్న సమస్యలు బహుకారణాలు వున్నాయి. ఇవి కాశ్మీర్ సమస్య, కాందిశీక సమస్య మొదలైనవి. వీటిని సవ్యంగా పరిష్కరించుకోడానికి పాకిస్తాన్ సిద్ధం కావడంలేదు. భారత దేశం మీద క్రోధద్వేషాలతో చైనాతోకూడా నేస్తం కడుతున్నది. ఇప్పుడు జరుగుతున్న సంఘటనలన్నీ అసలు తగాదాలో భాగాలే. భారత దేశాన్ని ఏదోవిధంగా రెచ్చగొట్టి తప్పుమార్గంలో పడేట్లు చూద్దామనే పాకిస్తాన్ అలోచన. అందుకే శ్రీ నందా కలకత్తాగోష్ఠిలో ప్రజలకు ఈ విషయాన్ని చక్కగా చెప్పారు. భారత ప్రజాస్వామ్యానికి ఉపద్రవాన్ని తెచ్చేపనిని దేన్నీ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు కలకత్తాలో జరిగిన అల్లర్ల వంటివి ప్రజాస్వామ్య ధర్మసమ్మతమైన పనులుకాదు. ప్రజలు ఈ సంగతి గుర్తించి భారత ప్రజాస్వామ్యానికి అపకారాన్ని తెచ్చిపెట్టే పనులు వేటినీ తలపెట్టకూడదు..

పాకిస్తాన్‌తో తనకు వున్న సర్వసమస్యలను ఉభయులకు గౌరవప్రదంగా, వుండే విధంగా శాంతియుతమైన మార్గాలలో పరిష్కారం చేసుకోడానికి భారత దేశం ఎప్పుడూ సిద్ధంగానే వుంది. ఈ సమస్యలను పరిష్కరించుకోనంతకాలం అటు పాకిస్తాన్‌కు గాని, ఇటు భారత్‌కు గాని మనస్థిమితం వుండదు. అందువల్ల ఈ ఉభయరాజ్యాలు అన్ని వ్యవహారాల పరిష్కారానికి వెంటనే పూనుకోవడం ఉత్తమం.

పి. ఎస్. పి. సోషలిస్టు పార్టీల విలీనం

డా॥ లోహియా తహ తహ

అహమ్మదాబాద్, జనవరి 14 : తమ పార్టీ ప్రజా సోషలిస్టు పార్టీ విలీనం కావాలని తాము తహతహలాడుతున్నట్లు, సోషలిస్టు నాయకుడు డా. రామ్ మనోహర్ లోహియా నేడు ఇక్కడ చెప్పారు.

అయితే ఆ సమైక్యతను సాధించగల మార్గాన్ని తా మింతవరకూ కనుగొనలేక పోయామనీ, కొంతకాలంపాటు ఉత్తర ప్రదేశ్‌లో సాధించిన సమైక్యతకు ఏది ప్రాతిపదిక అయిందో అదే ఇప్పుడు అఖిల భారత స్థాయిలో ఈ ఉభయపార్టీల విలీనానికి ఉపయోగపడవచ్చునని తాము భావిస్తున్నామనీ ఆయన తెల్పారు.

ఈ ప్రాతిపదిక ప్రజా సోషలిస్టు పార్టీకి ఆమోదనీయం కాకపోతే, ఉభయ పార్టీలకు సమ్మతమైన మరొక ప్రాతిపదికను ఏర్పరచుకోవచ్చునని డా. లోహియా వివరించారు.

సమైక్య పక్షంలో కార్య నిర్వాహకవర్గ పదవులన్నిటినీ ప్రజా సోషలిస్టులకు ఇవ్వడానికి తమ పార్టీ సంసిద్ధంగా ఉన్నదని ఆయన ప్రకటించారు.

సమైక్య పక్షంలో తాము ఇమడలేకపోతే, "జడి, చప్పుడు లేకుండా బయటకు రాజకీయాలనుంచే" తాము నిష్క్రమించవచ్చునని డా. లోహియా తెలియజేశారు.

"శ్రీ అశోక్ మెహతా వ్యవహారం" పై ప్రజా సోషలిస్టు పార్టీలో చీలిక రావచ్చునన్న సూచనమీద వ్యాఖ్యానించడానికి డా. లోహియా నిరాకరించారు.

"ఘామంతర్ సామ్యవాదం"

కాంగ్రెసు తన లక్ష్యంగా పెట్టుకున్న ప్రజాస్వామిక సామ్యవాదం "ఘామంతర్ సామ్యవాదం" అని డా. లోహియా అభివర్ణించారు.

"మంత్రాలు పఠించి దయ్యాలను పారద్రోలడానికో, పిల్లలను కనేందుకో ప్రయత్నించటం ప్రాచీన సంప్రదాయం. రాజకీయాలలో ఈ మంత్రాలను ప్రవేశపెట్టటమే కాంగ్రెసు సామ్యవాదం" అని కూడా ఆయన అన్నారు.

వర్గపోరాటం లేనిదే సామ్యవాదాన్ని సాధించవచ్చునంటూ కాంగ్రెసు అభ్యర్థులు వెల్లడించిన అభిప్రాయాన్ని తాను ఖండించడానికి డా. లోహియా తెల్పారు.

"ఏదో ఒక విధమైన శాంతియుత వర్గ పోరాటం తప్పని సరిగా జరుగవలసిందే. శాంతియుత వర్గ పోరాటం తప్పని సరిగా జరుగవలసిందే. అదే సోషలిస్టు పార్టీ విధానం" అని ఆయన పేర్కొన్నారు.

"ఈ పోరాటంలో దాదాపు సగం సుమారు 1100 మంది బ్రిటిష్ పెట్టుబడిదారులు సమ్మెలో పాల్గొనటానికి సిద్ధమవుతున్నారు. వారి భాగస్వాములు తమ పాలు తమ తమ పాలు తమ తమ పాలు తమ

జోర్డాన్ జలాల మళ్లింపు :

తీవ్రస్థాయిలో అరబ్ అధినేతల చర్చలు

అరబ్ నదుల మళ్లింపుకు సన్నాహం: సైనిక చర్యలు సంభవం: 'జిహాద్'కై పిలుపు

కైరో, జనవరి 14: జోర్డాన్ నదీజలాల మళ్లింపుకు సంబంధించిన సాంకేతిక సైనిక అంశాలపై తీవ్రస్థాయిలో ఈ ఉదయం అరబ్ దేశాల అధినేతలు చర్చలు సాగించారు.

అరబ్‌టిగ్ సైనిక వివరాల సంఘం గత మూడేళ్ళుగా తామురచించిన 'పథకం-చర్యలు' గురించి, సాంకేతిక సంఘం కైబీరియడ్ సరస్సులోకి ప్రవహించే అరబ్ నదుల మళ్ళింపు గురించి, అధినేతల సభకు నివేదిస్తాయి. నిన్నటి ప్రారంభ సమావేశంలో ప్రసంగించిన అధినేతలు అరబ్ ప్రయోజనాల రక్షణకు తీసుకోదగు గట్టి చర్యల గురించి నొక్కిచెప్పారు. ఆయుధాల కొకసారి ఇట్టి అంశాల చర్చకు సమావేశం జరగాలని జోర్డాన్‌రాజు హుస్సేన్ సూచించారు. ఇదిగాక ఏడాది కొకసారి సాధారణ అరబ్ సంఘటనల పరిశీలనకు సమావేశం కావాలని కోరారు.

అరబ్‌ల కోర్కెను, ప్రస్తావిస్తూ, సమర్థిస్తూ చైనాప్రధాని, చైనా లక్ష్యమదు, సందేశాలు పంపారు. ఇస్రాయిల్ స్వచ్ఛంద సేవకదళాలు 'జిహాద్' (పవిత్ర యుద్ధం) పిలుపునిచ్చాయి. అరేబియా రాజుకు-ఎమెన్ అధ్యక్షునికీమధ్య రాజీకుదర్చడానికి జోర్డాన్‌రాజు, అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు కృషి చేస్తున్నారు.

ఈ సమావేశం జోర్డాన్ జలాలను విడిగా కాక పాలస్తీనా సమస్య అంతర్భాగంగా గుర్తించి చర్చించాలని సౌదీ కోరినట్లు తెలిసింది. దానివలనే ఈ ఇతర తగాదాలన్నీ బయటబేరాయని అరబ్ రిపబ్లిక్ అధికారప్రతినిధి పేర్కొన్నది. ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలు జోక్యం చేసుకుని ఇజ్రేల్ ప్రయత్నాలను నిరోధించకపోతే, ఈ ప్రాంతంలో శాంతి భగ్నంకాక తప్పదని హెచ్చరించింది. అరబ్ దేశాల మనుగడకు ముఖ్యమయిన చిదిలసంపద అనుభవానికి విఘాతం కలిగితే అరబ్‌లు నష్టపోయేగా ఆత్మరక్షణకు పూనుకోగలరని స్పష్టం చేసింది.

విశాఖపట్నానికి శ్రీ కామరాజ్ రాక

విశాఖపట్నం, జనవరి 12: అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజు, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి మధ్యాహ్నం భువనేశ్వర్‌నుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడకు వస్తారు.

రాష్ట్రపతి పరిశ్రమలమంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య, విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజుకూడా వారివెంట ఉన్నారు. ఆర్థికమంత్రి శ్రీ రాము (బ్రహ్మానందరెడ్డి, జిల్లా కలెక్టరు శ్రీ కె. వి. విద్యాసాగర్, జాయింట్ కలెక్టర్ శ్రీ ప్రేమరాజ్ మాధ్యాన్, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు రంజాసాగి సీతారామరాజు, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ టి. ఎస్. ఎస్. రాజు కాంగ్రెసు అధ్యక్షులకు, వారి బృందానికి విమానాశ్రయంవద్ద స్వాగతం చెప్పనూహోరాలు చేశారు.

శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి రేపు ఇక్కడ ఒక ప్లాస్టిక్స్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన జరుపుతారు. (స్వ. వి.)

ఎం. పి, యు. పి. లలో కాంగ్రెస్ ఓటమి

శాసనసభలకు ఉపఎన్నికలు

భోపాల్, జనవరి 14: మధ్యప్రదేశ్‌లోను, యు. పి. లోను. రాష్ట్ర శాసనసభలకు జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోయింది.

మధ్యప్రదేశ్‌లో సీతామాస్ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిని జనసంఘం అభ్యర్థి శ్రీ బిరేన్ సింగ్ 422 ఓట్లతేడాతో ఓడించారు.

యు. పి. లో శ్యామ్‌దేర్వా, మోహన్‌లాల్‌గంజ్ నియోజకవర్గాలలో ఉపఎన్నికలు జరిగాయి. ఈ రెండుచోట్ల కాంగ్రెస్ ఓడిపోయింది. శ్యామ్‌దేర్వా నియోజకవర్గంలో శ్రీ సిబ్బన్‌లాల్‌శాక్సేనా తన సమీప పోటీదారిని నల్గురు అభ్యర్థులను ఓడించారు.

పూర్వం ఈ రెండుస్థానాలు కాంగ్రెస్ వరంగా వుండేవి.

మధ్యప్రదేశ్‌లో 1962 ఎన్నికల తర్వాత 7 నియోజకవర్గాలలో ఉపఎన్నికలు జరిగాయి. ఈ ఏడు నియోజకవర్గాలలో 5 చోట్ల కాంగ్రెస్ వెగ్గింది. ఒకటి ప్రజాసోషలిస్టులు, మరొకటి జనసంఘంవారు గెలుచుకున్నారు.

గాస్‌గొట్టము పగిలి 4 గురికి గాయాలు

మద్రాసు, జనవరి 15: నిన్న సాయంత్రము నియోనిటాన్ దగ్గరగా బెలూన్‌యుగారి ఎక్కించే గొట్టము పగిలి నలుగురు గాయపడ్డారు. ఇందులో ముగ్గురికి చికిత్సచేసి పంపారు. ఒకరిని ఆస్పత్రిలో ఉంచి చికిత్స చేస్తున్నారు.

న్యూఢిల్లీ, జనవరి 14: ఈనెలకడలరం పబ్లిక్ పిటిషన్‌వారు సామాజిక సమానాలు పాల్గొంటాయి

ప్రావిడెంటు ఫండుకు వడ్డీ

1964-65 లో 4¼ శాతం

న్యూఢిల్లీ, జనవరి 14: ఎంప్లాయీస్ ప్రావిడెంటుఫండు కడుతున్నవారికి, వారు కట్టినడబ్బుకు 1964-65లో 4¼ శాతం చొప్పున వడ్డీ ఇస్తాగు.

నిన్న ఈ ప్రావిడెంటు ఫండు ట్రస్టీలకు ధర్మకర్తలసంఘం సమావేశమైంది. ఈ సమావేశంలో వారు ఈ నిర్ణయం చేశారు.

ఉద్యోగంలోంచి 'రిక్రెంచ్' చేయబడిన వారికి సహాయం చేసేనిమిత్తం "నిరుద్యోగ బాధానివారణ సహాయాన్ని ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదనను గూడా ఈ బోర్డువారు ఆమోదించారు.

1963 అక్టోబరు నివరచేసిన లెక్కల ప్రకారం దేశంలో 24 వేల సంస్థల్లో ప్రావిడెంటుఫండు చట్టం అమలుజరుగుతోంది. నిర్బంధ ప్రావిడెంటుఫండునిధికి37 లక్షల 62 వేల మంది విరాళాలు చెల్లిస్తున్నారు.

ప్రావిడెంటు ఫండుక్రింద 470 కోట్ల రూపాయలు వసూలైంది. ఇందులో రు 138 కోట్లు చెల్లించడం జరిగింది. రు 332 కోట్లు ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టారు.

జిల్లాకొక ప్రణాళికా రచనాధికారి

బంబరు, జనవరి 15: నాల్గవ ప్రణాళికా కాలంలో జిల్లాలవారీ అవసరమైన పథకాలను రూపొందించుటకుగాను రాష్ట్రప్రభుత్వం వారు ప్రతిజిల్లాకు గెజిటెడ్ హోదాకలిగిన ఒక 'ప్లానింగ్ ఆఫీసరు'ను నియమించబోతున్నట్లు తెలుస్తున్నది.

కె. సి. నియోగి

న్యూఢిల్లీ, జనవరి 15: ప్రణాళికా సంఘం తాలూకు రవాణా విధాన సమన్వయసంఘం అధ్యక్షత వహించిన శ్రీ కె. సి. నియోగి రాజీనామా ఇచ్చారు.

ఆయన రాజీనామా ఆమోదింపబడిందని తెలుస్తున్నది.

బోటు మునక

రంగూన్, జనవరి 15: సిట్టాంగ్ నదిలో బోటు ఒకటి మునిగిపోయిన కారణంచేత 30 మంది జలగండానికి గురి అయినట్లు తెలియవస్తున్నది.

జాంజిబార్ సుల్తాన్‌కు టాంగనీకా ఆశ్రయం

జాంజిబార్, జనవరి 14: సుగంధ ద్రవ్యాల పంటకు ప్రసిద్ధి కెక్కిన జాంజిబార్ దీవిలో సుల్తాన్ జంషిద్ బిన్ అబ్దుల్లా ఖలీఫా ప్రభుత్వం పతనమయింది. సుల్తాన్ పారిపోయాడు. టాంగన్యికా ఆతనికి ఆశ్రయం ఇవ్వదలచింది. జాంజిబార్ నూతన అధ్యక్షుడు అబిద్ కరామే రాయిటర్ విలేకరితో మాట్లాడుతూ 'జాంజిబార్—టెంబా' రిపబ్లిక్ అవతరించిందని, దేశమంతా ఈ విప్లవాన్ని హర్షించిందని చెప్పారు.

నీగ్రో పోరాటాలలో 6 గురు మరణించారు. 114 మంది గాయపడ్డారు. సుల్తాన్‌కు కెన్యా ఆశ్రయం నిరాకరించి, అతని నౌక తమ జలప్రాంతంలో ప్రవేశించరాదని లజాపించింది. జాంజిబార్ పరిస్థితి క్రమంగా మెరుగవుతున్నదని లండన్‌కు వార్త చేరింది. బ్రిటిష్ అధికారుల సేవలు అవసరమని నూతన అధ్యక్షుడు హామీ నిచ్చినట్లు, అనటి హై కమిషనరు వార్త పంపారు. ఈ నూతన అధ్యక్షుడు అఫ్రో—షిరాజీ పార్టీకి నాయకుడు.

తమకు శత్రువులు మిత్రులుఅంటూ ఎవరూ లేరని, ఎవరూ లేరని, అన్నిదేశాలతో స్నేహంగా ఉంటూ సమానంగా తమ ఆశయమని నూతన ప్రధాని అబ్దుల్లా కాంపాంగా చెపారు చెప్పారు. ఆఫ్రికన్ మిడిల్ ఈస్ట్ పోరాటా అన్నిటికీ బలపరుస్తామన్నారు.

ఆఫ్రికన్ సేటులో దురాణాలు లూటీ చేయబడినవి. ప్రదర్శకులు ఒక హోటలుపై రాళ్లతో ఒక వెయిటరు మరణించాడు.

టాంగన్యికా అధ్యక్షుడు జనరల్ జిమ్మి డయస్ జాంజిబార్ సుల్తాన్‌కు ఆయన బ్రుందానికి తాత్కాలిక ఆశ్రయం కల్పించేందుకు అంగీకరించిన వార్తను బ్రిటిష్ నలు కాబినెట్ మంత్రి శ్రీ డంకన్ శాండీస్ నేడు కామన్సులో వెల్లడించారు.

ఈ విప్లవం ఘరిలంగా 'రాజకీయ' ఛిదికంగ్రెస్ తరం దాచుకున్న అసిరియాదులు ముఖ్యంగా స్త్రీలు, పిల్లలు తలిగి తమ తమ ఇళ్లకు చేరుకున్నారని రేడియో ప్రకటన జరిగింది. పిరికి పోలీసు రక్షణ ఇస్తారు. 'షీర్ హార్బర్' జాన్ ఇజెలో ఈ ప్రకటన చేశారు. ఈయన లూటీ చేసుకు చెందిన వారు. ప్రత్యేక పోలీసు కమిషనరు ఒక 'టాంగన్యికన్' అని తెలిసింది. జాంజిబార్ జాతీయసర్వం, జాంజిబార్—టెంబా ప్రజా సర్వం తెండా నిషేధింపబడినవి.

పరిస్థితి బాగా స్పష్టపడ్డవరకు సూతన ప్రభుత్వాన్ని గురించే ప్రశ్న లేదని శ్రీ డంకన్ శాండీస్ లండన్‌లో ప్రకటించారు. అధికార వార్తలబట్టి జాంజిబార్ పోరాటాలలో 80 మంది జనపోయినట్లు తెలిసింది. ఆస్పత్రిలో గాయాలతో క్రిక్కిరిసి పోయింది. దీనిలో 300 మంది బ్రిటిష్‌వారున్నారు. 88 మంది అమెరికన్లను సురక్షిత ప్రాంతానికి చేర్చారు.

మాజీ ఆర్థిక మంత్రి షేక్ జుమా ఆలే మరో ముగ్గురిని ఉరి తీయిస్తానని ఫీల్డ్ మార్షల్ ఒకెల్లో ప్రకటించారు. విప్లవాన్ని జరుపదలంగా నిర్వహించింది ఈయనే.

టాంగనీకా సమ్మతి

నైరోబి, జనవరి 15: 'దార్—ఎస్—సలాం' రేవులో ఎప్పుడు అడుగుపెట్టినా జాంజిబార్ మాజీ సుల్తాన్‌కు ఆయన కుటుంబానికి సకల మర్యాదలతో స్వాగతం ఇవ్వడానికి టాంగనీకా అధ్యక్షుడు శ్రీ నెరేరె అంగీకరించారు. ఆయన ఈ ఉదయం ఇక్కడకు వచ్చారు. కెన్యా ప్రధాని కెన్యాటాతోను ఉగాండా ప్రధాని ఒబోటేంతో చర్చిస్తారు. సుల్తాన్ పరివారంలో కుటుంబ సభ్యులు, 28 మంది పోలీసులు 150 మంది వున్నారు. ఆయన 'పేలాసనాక' దార్—ఎస్—సలాం రేవుకు కొద్ది దూరంలో నిలిపివుంచబడింది.

ఆంధ్ర బాలానంద సంఘం కృషి

ప్రధాన న్యాయమూర్తి ప్రశంస

హైదరాబాద్, జనవరి 13: బాలల సంరక్షణ బాధ్యత ప్రభుత్వానికి ఎంత వున్నదో ప్రజలు అంత ఉన్నదని, వారిలోని సృజనాత్మక శక్తి పైకి వచ్చే వాతావరణం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి అన్నారు.

ఆంధ్ర బాలానంద సంఘం ద్వారా మద్రాసులోను, హైదరాబాద్‌లోను శ్రీ రాఘవరావు దంపతులు చేసిన కృషిని ప్రధాన న్యాయమూర్తి ప్రశంసించారు.

శ్రీ పి. చంద్రారెడ్డి 'నజరంగ్' సంక్రాంతి వేడుకలకు అధ్యక్షత వహించారు. కుమారి సి. అభిలేశ్వరి కూచిపూడి నృత్య ప్రదర్శనమును, కుమారి వింజమూరి లక్ష్మి చేసిన లలిత సంగీత కచేరిని ప్రధాన న్యాయమూర్తి ప్రశంసించారు.

శ్రీ గిడుగు సీతాపతి, శ్రీ ఏ. హెచ్. భాస్కరరావు రచించిన బాల గేయాలు 'పూల బాలను విడుదల చేశారు. చిలకమ్మపెళ్ళి, శ్రీరామపట్టాభిషేకము ప్రేక్షకులను బాగా ఆకర్షించాయి.

శ్రీ ఎస్. ఏ. రామారావు, బి. హెచ్. రామకోటయ్య నృత్య ప్రదర్శనాలకు దర్శకత్వము వహించారు. కుమారి వింజమూరి లక్ష్మి, శ్రీ యం. చిత్తరంజన్ సంగీతము సమకూర్చారు. శ్రీ నాయుడు, శ్రీ శేషాచారి వీణల ఏర్పాట్లు చూశారు. సారథి స్టూడియో సాంకేతిక సహాయం సమకూర్చారు.

ఇంఫాల్ సమీపంలోని కరాంగ్ బ్రిడ్జి కూల్చివేత

నాగవిద్రోహుల చర్య

ఇంఫాల్, జనవరి 12: ఇక్కడకు 40 మైళ్ళదూరంలో ఇంఫాల్—దిమాపూర్‌రోడ్డుమీద ఉన్న కరాంగ్‌వంతెనను నిన్నరాత్రి పాయుధపాణులైన నాగమిలోహుల ముఠా ఒకటి డైనామైట్ సహాయంతో కూల్చివేసిన ఫలితంగా మణిపూర్ రాజధానియైన ఇంఫాల్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో కలిపే రోడ్డు మార్గం పూర్తిగా బంద్ అయింది. నేటి ఉదయం యిక్కడకు చేరిన అధికారవర్గాలు ఈ విషయాన్ని వెల్లడిచేశాయి. శకటాల రాకపోకలు నిలచిపోయాయి.

ఈ సర్వమానం అంటగానే బంధించిన పాయుధసాలాన్ని అక్కడకు పంపారు. వివరాలు తెలియవలసిఉన్నది.

3 వేల జనాభాగల ప్రతి గ్రామానికి ఒక బ్యాంకు

శ్రీ సుబ్రహ్మణ్యం సూచన: బ్యాంకులకు ఎక్కువ స్వేచ్ఛ ఇవ్వాలి; శ్రీ వెంకట్రామన్ వాదం

మదరాసు, జనవరి 15: వెయ్యి, రెండువేల జనాభాగల గ్రామాల్లో కాకపోయినా, తనీసం మూడువేల జనాభాగలగ్రామాల్లోనైనా, అయిదు సంవత్సరాలో, పది సంవత్సరాలో - ఒక లక్ష్యం నిర్దేశించుకొని బ్యాంకులను నెలకొల్పవలసిన అవసరాన్నిగురించి కేంద్ర ఉక్కు, గనులు, భారీ ఇంజనీరింగ్‌శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నొక్కి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో లెక్కకు రాకుండా మరుగున పడివున్న ద్రవ్యాన్ని సేకరించటం ద్వారా బ్యాంకులు తమ నిధులను పెంపు చేసుకొని జాతీయ కార్యక్రమాలకు వాటిని లభింపజేయాలన్నారు.

విద్యాధికులు, విజ్ఞాన సంపన్నులు అయిన వారు బ్యాంకింగ్ వ్యవహారాలను నిర్వహిస్తున్నారంటూ ఒక నిర్ణీత గడువులోగా డిపాజిట్లను రు. 100 కోట్లకు పెంచాలని ఈ 13 సాయంత్రం, హౌంట్ రోడ్డులో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు తాలూకు పెక్కు అంతస్తుల నూతన పాలక భవనానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ సుబ్రహ్మణ్యం కోరారు. ఈనాడున్న డిపాజిట్ల పరిస్థితికి వివరాలు తెలిపారు.

ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన మదరాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం మాట్లాడుతూ, బ్యాంకులు గ్రామాలకు గూడా తమ కార్యకలాపాలను విస్తరింపజేసి, గ్రామీణులకు కావలసిన పరపతి, తనఖాల సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామీణులు తమ ద్రవ్యాన్ని గుప్తాల్లో దాచిపెట్టకుండా బ్యాంకులలో నిలవ చేయాలన్నారు.

మదరాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు వ్యవస్థాపకులు, అధ్యక్షులు అయిన కీ. శే. శ్రీ ఎం. సి. టి. ఎం. చిదంబరం చెట్టియార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ, బ్యాంకులు తమ కార్యకలాపాలను స్వేచ్ఛగా విస్తరింపచేసుకోవానికి వీలులేకుండా రిజర్వుబ్యాంకు, వాటిమీద అనేక నిర్బంధాలు విధిస్తున్న దన్నారు.

బ్యాంకు ఆవరణలో ప్రత్యేకంగా వేయబడిన విశాలమైన సందిరిలో ఈ ఉత్సవం ఏర్పాటైంది. శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి ప్రార్థనలో ప్రారంభమైన ఈ ఉత్సవానికి బ్యాంకర్లు, బ్యాంకు డైరెక్టర్లు, ఇతర అతిథులు సుమారు వేయిమంది వరకు హాజరైనారు.

బ్యాంకు జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. ఆర్. వి. అరసు ప్రారంభంలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, మరికొందరుకేంద్రమంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు, రిజర్వుబ్యాంకు గవర్నరు, ఆస్ట్రేలియా దేశాల్లోని స్టేట్ బ్యాంకుల గవర్నర్లు, తదితరుల వద్దనుంచి వచ్చిన శుభ సందేశాలను చదివారు.

తరువాత డైరెక్టర్లు బోర్డు అధ్యక్షులు శ్రీ ఎం. సి. టి. ముత్తయ్య మంత్రులకు, తదితర అతిథులకు స్వాగతం చెప్పుతూ 1936 లో కీ. శే. శ్రీ చిదంబరం చెట్టియార్‌చే స్థాపించబడిన ఈ బ్యాంకు ఎన్నటికన్నుడు సాధిస్తూ వచ్చిన అభివృద్ధిని సంగ్రహంగా వివరించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం మొదట్లో బ్యాంకు నూతన భవనానికి ప్రారంభోత్సవం జరుపుతూ, ఈ నిర్మాణంతో బ్యాంకు చరిత్రలో ఒక నూతనాధ్యాయం ప్రారంభం కావటం మాత్రమే కాకుండా, నగరంలోని ప్రధాన మార్గమైన హౌంటురోడ్డుమీద ఒక సుందర హర్మ్యం వెలసిం దన్నారు.

తరువాత అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచిందింపజేయవలసిన అవశ్యకతను ప్రస్తావించి, బ్యాంకులలాంటి సంస్థలు, సమాజ అభ్యుదయాన్ని లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నప్పుడు అవి ప్రభుత్వ రంగంలో ఉన్నవైనేటు రంగంలోఉన్నా, ఇబ్బంది లేదన్నారు.

బ్యాంకుల జాతీయీకరణను గురించి ముచ్చటిస్తూ, పర్యవసానాలతోను, తీర్మానాలతోను అది జరగదనీ, ఒకవేళ జరిగే పక్షంలో 'గప్‌చిప్'గా జరుగుతుందనీ అన్నారు. బ్యాంకులు వినాదాల మూలంగా బెదిరిపోరాదంటూ, ప్రజల జీవన ప్రమాణాన్ని ఒక కనీస స్థాయికి తీసుకొని పోవటానికి కొనసాగుతున్న జాతీయ కృషికి చేయూత ఇస్తున్నంతవరకు బ్యాంకులు భయపడవలసిన అవసరం లేదన్నారు.

పిమ్మట రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ వెంకట్రామన్, ఓవర్సీస్ బ్యాంకు వ్యవస్థాపకులు కీ. శే. శ్రీ ఎం. సి. టి. ఎం. చిదంబరం చెట్టియార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ, ఆయన దూరదృష్టికి, కార్యదక్షతకు జోహార్లు అర్పించారు. పెక్కు పాఠశాలలను స్థాపించటం ద్వారా విద్యా వ్యాప్తికి ఆయన చేసిన సేవను ప్రస్తుతించారు.

కొన్ని దేశాల్లో లాభదాయకమైన చక్కని ప్రతిపాదనను సూచించినవారికి ఏ విధమైన ధరావతు లేకుండానే బుణాలు ఇవ్వటం జరుగుతున్నదంటూ, మనదేశంలో బ్యాంకులు ఆ విధంగా ఇవ్వటానికి అవకాశం లేదన్నారు. బ్యాంకులకు మరింత స్వేచ్ఛ ఉన్నట్లయితే అవి ఇంకా సమర్థంగా పని చేస్తూ, తమ కార్యకలాపాలను విస్తరింపజేయగలవని శ్రీ వెంకట్రామన్ సూచించారు.

ఈ నూతన భవన నిర్మాణంలో పని చేసిన కంట్రాక్టర్లకు, సంస్థలకు బ్యాంకు తరఫున శ్రీ భక్తవత్సలం రజత పాత్రలను బహూకరించారు.

డైరెక్టర్లలో ఒకరైన శ్రీ వి. ఎస్. నటరాజ మొదలియార్ వందన సమర్పణతో ఉత్సవం పరిసమాప్తమైంది.

పనామా అమెరికా తగాదా పరిష్కారం

త్వరలో దౌత్యసంబంధాల పునరుద్ధరణ: వివిధ సమస్యలపై చర్చకు అంగీకారం

పనామాసిటీ, జనవరి 15: ఉభయ దేశాల మధ్య దౌత్య సంబంధాలను పునరుద్ధరించుకోడానికి, పనామాకాలువ నందిని సంస్కరించుకోడానికి అమెరికా, పనామా ప్రతినిధులమధ్య ఒప్పందం కుదిరినట్లు గతరాత్రి ఇచ్చట అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

కాలువ ప్రాంతంలో అల్లర్లు ప్రారంభమైన తర్వాత అమెరికాతో పనామా ముందు దౌత్య సంబంధాలను తాత్కాలికంగా రద్దు చేసుకొని, ఆ అనంతరం పూర్తిగా త్రెంచివేసుకుంది. ఇది గతవారంలో జరిగింది.

పనామా కాలువనుగురించి అమెరికా నాయకులు చేస్తున్న ప్రకటనల మూలంగా కాలువను గూర్చిన సంధిని సంస్కరించు కొనడానికి వారు సిద్ధంగావున్నట్లు వ్యక్తంఅయి, ఆ విషయాన్నివారు అధికారికంగా తమ ప్రభుత్వానికి తెలియపరచినట్లయితే, ఉభయ దేశాలమధ్య దౌత్యసంబంధాల పునరుద్ధరణ తేలిక అవుతుందని ఒక అధికారి ఇక్కడ విశదం చేశారు.

ఆతర్వాత ఈ ఉభయదేశాలు ఈ సంబంధాలను సాధ్యమైనంతత్వరలో పునరుద్ధరించుకోడానికి నిశ్చయించుకున్నట్లు తెలియవచ్చింది.

ఈ సంబంధాలు తిరిగి ఏర్పడిన 30 రోజులలోగా ఈ రెండు రాజ్యాలు తమ సంబంధించిన సమస్యలపై మంతనాలు ప్రారంభించేయడానికి అంగీకరించినట్లు అమెరికారాజ్యాల వ్యవస్థ తాలూకు శాంతిసంఘం ప్రకటించింది.

పనామా, అమెరికాలమధ్యవున్న అన్నిసమస్యలనుగూర్చి ఈ మంతనాలు జరగగలవని ఈ ప్రకటన తెల్పుతున్నది.

ఈ ప్రకటనలో పనామా కాలువసంధి సంగతి ప్రత్యేకంగా పేర్కొనబడలేదు. కాని ఆ సంధినిగూర్చిగూడా మంతనాలు జరగాలని పనామావారు పట్టుబడుతున్నారు.

"ప్రమాదకరమైన సమస్యలు" అన్నమాట ఈ ప్రకటనలో వున్నదని గమనిక, ఈ మాట అర్థంచేసుకోడానికి ఈ ఒప్పందంగూడా ఎక్కువ దని అభిజ్ఞులు భావిస్తున్నారు.

మలేసియాపై సుకర్నో పైఖరి మార్చే యత్నం

మంతనాలకు రాబర్ట్ కెనెడీ ప్రయాణం

వాషింగ్టన్, జనవరి 14: మలేసియా వ్యవహారంలో ఇండోనేసియా అధ్యక్షుడు శ్రీ సుకర్నోతో మంతనాలు జరిపేనిమిత్తం నేడు టోక్యోకు బయలుదేరి వెళ్లేముందు అటార్నీ జనరల్ శ్రీ రాబర్ట్‌కెనెడీ అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్‌తో సమాలోచనలు జరిపారు.

శ్రీ కెనెడీ ఈ మధ్యాహ్నం బయలుదేరుతున్నారు. అధ్యక్షుడు శ్రీ సుకర్నో టోక్యో చేరుకోవలసి ఉన్నది.

నూతనంగా ఏర్పడిన మలేసియా సమాఖ్యను "వాకనం" చెయ్యాలన్న సట్టుదలలోఉన్న శ్రీ సుకర్నోను ఆ ప్రయత్నం విరమించుకోవలసిందిగా నచ్చచెప్పేందుకు శ్రీ కెనెడీ ప్రయత్నించ వచ్చునని తెలుస్తోంది. జకార్తా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోక పోతే ఇండోనేసియాకు మరికొంత సహాయం అందింపజేసే విషయంలో అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ ఎదుర్కోవలసి వచ్చే ఇబ్బందిని కూడా ఆయన వివరించ వచ్చు.

ఉత్తర బోర్నియోలో ఇండోనేసియా గెరిల్లాలకు బ్రిటిష్ సైనికదళాలకు మధ్య కొనసాగుతున్న సంఘర్షణలనట్లు జాన్‌సన్ ప్రభుత్వం అందోళన వ్యక్తం చేస్తోందనీ, ఈ సంఘర్షణలు పెద్ద పెట్టున పోరాటానికి దారితీయవచ్చునని భావిస్తోందనీ అమెరికా అధికారులు పేర్కొన్నారు.

ఇటీవల మద్రాసులో జరిగిన పుట్టకురుపు నిపుణుల మహాసభకు గవర్నర్ శ్రీ విష్ణురామ్‌మేధీ ప్రారంభోత్సవం జరిపారు. మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా॥ ఎ. లక్ష్మణస్వామిముదలియార్ సభకు అధ్యక్షత వహించారు.

'సంగీత భూషణ్' పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జనవరి 11: ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్య, శిక్షణమండలి 1963 డిసెంబరులో నిర్వహించిన 'సంగీత్ భూషణ్' పరీక్షలో ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు:

హిందూస్తానీ గాత్ర సంగీతము

స్కాను డివిజన్: 3 4 5.

హిందూస్తానీ వాయిద్య (సితార్) సంగీతము

స్కాను డివిజన్: 6 7.

కర్నాటక గాత్ర సంగీతము

అనర్హు డివిజన్: 18 మాత్రం.

స్కాను డివిజన్: 11 12 13 15 20.

కర్నాటక (వయోలిన్) సంగీతము

స్కాను డివిజన్: 21 మాత్రం.

కర్నాటక (వీణ) సంగీతము

స్కాను డివిజన్: 27 30.

భరతనాట్యము

స్కాను డివిజన్: 32 355 36.

కథక్ నృత్యము

స్కాను డివిజన్: 37 38 39 40 41 42 44 45 47 48 49 50 51 53.

కామర్సు, బాంకింగ్ డిప్లమా పరీక్షలు

హైదరాబాద్, జనవరి 11: ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్య, శిక్షణమండలి 1963 నవంబరులో నిర్వహించిన బాంకింగ్, కామర్సు డిప్లమా పరీక్షలలో ఈ క్రింది వారు ఉత్తీర్ణులయ్యారు:

కామర్సులో డిప్లమా

ప్రథమశ్రేణి: ఎవరూ లేరు.

ద్వితీయశ్రేణి: 2 మాత్రం.

తృతీయశ్రేణి: 1 3 10 12 18.

బాంకింగ్‌లో డిప్లమా

ప్రథమశ్రేణి: ఎవరూ లేరు.

ద్వితీయశ్రేణి: ఎవరూ లేరు.

తృతీయశ్రేణి: 27 29 30 31 32 35 38 40 44.

20 నంబరు అభ్యర్థి కామర్సులో డిప్లమా పరీక్షలో ఒకసబ్జెక్టు 'కామర్సు'లో తప్పాడు. దరిమిలా పరీక్షకు హాజరవుటకు అనుమతించ బడింది.

వర్తక సమస్యల పరిశీలన

19 న విజయవాడలో ప్రాంతీయ సమావేశం

హైదరాబాద్, జనవరి 15: వర్తక లోకాన్ని కలవరపరుస్తూన్న ప్రధానమైన సమస్యలను చర్చించే నిమిత్తము ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య జనవరి 19 న విజయవాడలో ప్రాంతీయ సమావేశమును ఏర్పాటు చేస్తున్నారు. ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సమావేశమును ప్రారంభిస్తారు.

ధాన్య వర్తకములో టోకు వర్తకులకు ధరల మార్జిన్ నిర్ణయము, లియ్యం సేకరణ ఉత్తర్వులను వెంటనే పరిశీలించి చర్చించవలసి ఉన్నదని సమాఖ్య ప్రతినిధి ఒకరు చెప్పారు. పూర్వమునకు ఇప్పటికి పద్ధతుల్లో లేదా పద్ధించదని అయ అన్నారు. విక్రయం సన్నం ఎబ్బముక్రింద నిబంధనలు గూడా వర్తక లోకానికి ఆందోళన కలిగిస్తున్నట్లు తెలియజేశారు. వర్తకులతో సంప్రదింపకుండా చేసినందువలన ఈ సందర్భముపై కొంత గందరగోళము, కొన్ని చిక్కులు ఏర్పడినవని, అనుకోని బాధ్యతలు కొన్ని వర్తకులపై పడినవని సమాఖ్య ప్రతినిధి చెప్పారు.

పత్రికా రచయితల క్లబ్ సభాపతిచే ప్రారంభం

హైదరాబాద్, జనవరి 15: ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, ప్రణాళికల మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి హైదరాబాద్ పత్రికా రచయితల సేవా భావమును, స్థాయిని మెచ్చుకున్నారు.

భోగీపండుగనాడు సభాపతి పత్రికా రచయితల సంఘంవారు ప్రారంభించిన పత్రికా రచయితల క్లబ్‌కు ప్రారంభోత్సవము జరిపారు. ప్రణాళికల మంత్రి డాక్టరు చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయి, శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్, యం. పి. క్లబ్‌కు ఆశీర్వదించారు.

ప్రారంభములో క్లబ్ అధ్యక్షుడు శ్రీ బి. నాగేశ్వరరావు స్వాగతము చెప్పారు.

ఉత్తరానికి వచ్చిన ప్రముఖ

రాష్ట్రవార్తలు

సరుకు రవాణాపన్ను కొన్నిచోట్ల కొరత

ప్రభుత్వ నిర్ణయంపట్ల ఆనెం వెంకటరెడ్డి విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 12: సేకరించిన పన్నులలో 40 శాతం, ప్రస్తుత సంవత్సరంలో సేకరించిన నిధులను, ప్రభుత్వం ఒకచోట నుంచి మరొకచోటకు రవాణాచేయడంవల్ల కొన్నిప్రాంతాలకు నష్టం కలుగుతుందని కేంద్ర సహకారబాంకు అధ్యక్షులు శ్రీ ఆనెం వెంకటరెడ్డి నేడు చెప్పారు. ఏప్రాంతంలో నైనా ఉత్పత్తి అయిన పన్నును సరియైన పద్ధతిలో నిర్వహిస్తే, స్థానికావసరాలకు అప్పుప్రయత్నాలు త్వరలో ఏర్పడుతాయి. నీటి కలగుతుందని నమ్మాలి. నీటియి మిగులు స్థానం అని రోడుప్రాంతాలు పన్నుకట్టు నన్నారు. దీనివల్ల అనవసర రవాణా ఖర్చులు తప్పుతాయని. రవాణా ఆలస్యం మూలంగా నిర్వహణ ఖర్చు సమస్యలు నివారింపబడుతుందని అన్నారు. మార్కెట్ కేంద్రాలలో పన్నాగిడ్డంగుల నిర్మాణంలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కూడా సహాయపడుతుందని చెప్పారు.

రాజమండ్రికి మంత్రి శ్రీ గురుమూర్తి రాక

రాజమండ్రి, జనవరి 10: ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి గత సోమవారం ఇక్కడికి వచ్చారు. వారికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు స్వాగతమిచ్చారు. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమ, సహకార నూలుమిల్లు మొదలైన కర్మాగారాల కార్మికుల సంఘాల తరఫున శ్రీ కందర్పి రామారావు, శ్రీ కె. వి. వెంకట్రావుగార్లు మంత్రిని కలుసుకొని కార్మికుల కష్టగండ్లు నివేదించారు. కార్మికుల సమస్యలు పరిశీలించి వారికి సహాయపడనని మంత్రి శ్రీ గురుమూర్తి అక్కడనే వున్న కార్మికశాఖ సహాయ కమిషనర్ అధికార ఉద్యోగులకు చెప్పారు. మున్సిపల్ కార్మికుల విజ్ఞప్తిని, శెలవులు, పండుగశెలవుల అమలు పరచడంలో తగు చర్య తీసుకుంటామన్నారు. (స్వ. వి.)

రాజమండ్రిలో హర్తాళ్

రాజమండ్రి, జనవరి 9: అఖిలభారత వ్యాపారస్తుల సంఘం ఆదేశాను సారము నేడిక్కడ బంగారు, రాళ్ల (డైమండ్స్) వ్యాపారస్తుల సంఘంవారు తమతమ అంగళ్లన్నీ మూసివేసి హర్తాళ్ జరిపారు.

ఈ వ్యాపారస్తులు వారి అంగళ్లలో పనిచేసే ఉద్యోగులు సిబ్బందిలతో బంగారు కంట్రోలును ఉపసంహరించుకోవాలని నినాదాలు చేస్తూ పట్టణంలోని వీధులలో ఊరేగింపు జరిపారు. ఊరేగింపు బహిరంగసభ జరిగింది.

మురమండ గ్రామీణ సహకార బ్యాంకు

రాజమండ్రి, జనవరి 8: రాజమండ్రి తాలూకా 'మురమండ' గ్రామీణ సహకార బ్యాంకు వార్షిక మహాజనసభ ఇటీవల ఈదర కొండలరావు అధ్యక్షతను జరిగింది. ఏకగ్రీవంగా ఈ దిగువ వారిలో రానున్న సంవత్సరమునకు పాలకవర్గము ఎన్నికైనది. శ్రీ ఈదర కొండలరావు (అధ్యక్షుడు), అద్దంకి భాస్కరరామమూర్తిశర్మ (ఉపాధ్యక్షుడు), సర్వశ్రీ సంగీతసూరన్న, వంకసుబ్బారావు, వేపాటి పట్టాభిరామన్న, గారపాటి వెంకట్రాజు, ఈదర బ్రహ్మన్న. మొగలపు విశ్వనాథం, బలిజేపల్లి శ్రీరామారావు, పట్టిబూటి తిరుపతిరావుగార్లు సభ్యులు. సహకారశాఖ రిజిస్ట్రారువారి నామినేషన్లు శ్రీ దొంతశెట్టి సీతాభద్రయ్యను సూచించారు. ఇతర సహకార సంస్థలలో తను బ్యాంకు ప్రతినిధులుగా ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు. రాజమండ్రిలోని సహకార కేంద్ర బ్యాంకు శ్రీ అద్దంకి భాస్కర నారాయణమూర్తిశర్మ మార్కెటింగ్ సొసైటీ శ్రీ గుత్తుల సత్యనారాయణ సేల్ కొ-ఆపరేటివ్ యూనియన్‌కు శ్రీ పాస్తి అమ్మన్న కాకినాడలోని జిల్లా సహకార మార్కెటింగు సొసైటీకి శ్రీ సుందరకొండలరావు. (స్వ. వి.)

సైనికపాఠశాల విద్యార్థుల సంరక్షకుల సంఘం

రాజమండ్రి, జనవరి 8: విజయనగరం జిల్లా కోరుకొండలో ప్రభుత్వపరంగా నిర్వహింపబడుచున్న సైనికపాఠశాల విద్యార్థుల తొమ్మిది సంరక్షకుల – అధ్యాపకుల సంఘము (ఉభయగోదావరిజిల్లాల ప్రాంతము) ఇటీవల సహకారగురుకులంలో జరిగిన సమావేశంలో ఏర్పాటుచేయబడినది. శ్రీ గాది రామయ్య (అధ్యక్షులు), శ్రీ కె. రామచంద్రరాజు – కోరుకొండ, శ్రీ కె. హెచ్. మార్టిన్–అధ్యాపక ప్రతినిధి (ఉపాధ్యక్షులు), శ్రీ జాస్తి శ్రీకృష్ణమూర్తి – రాజమండ్రి (కార్యదర్శి) శ్రీ దేవరపల్లి సుబ్బారావు (కోశాధికారి), సర్వశ్రీ పి. రామచంద్రరావు (రాజమహేంద్రవరం) డి. వి. జనార్దనరావు, డాక్టర్ పాలకోడేటి రామమోహనరావు, ఇ. వి. తరుణమూర్తి – (నామ్మకొండ) డాక్టర్ వి. బాపిరాజు రావు (దాసోలు) సభ్యులుగా కార్యనిర్వాహకవర్గం ఏకగ్రీవంగా నిర్మాణమైనది.

శ్రీ జె. ఎస్. కృష్ణమూర్తి ఉదయగిరి జిల్లాలోని పనిచేయవలసి, సైనిక పాఠశాల ప్రధానాచార్యులు కమాండర్ టి. డి. అల్మాడా సాగతమిచ్చారు. సైనిక విద్యాలయ స్థాపనకు కృషిచేసి సాధించిన కర్నల్ డి.ఎస్. రాజు ఉదారంగా భవన నిర్మాణానికిచ్చిన విజయనగర రాజకుటుంబానికి కృతజ్ఞతాభావం తెల్పారు. శ్రీ శాస్త్రి వందనసమర్పణచేశారు. (స్వ. వి.)

తెల్లరంకి తెగులు: పరిపంట రక్షణ

లక్ష రూపాయల ఖర్చుతో కృష్ణాజిల్లాలో కార్యక్రమం

మచిలీపట్నం, జనవరి 8. "పరిపంటను తెల్లరంకి తెగులునుండి రక్షణ పొందుటకు రుజువు పరచేందుకు ఇండియన్ స్టాటిస్టిక్ ఇన్‌స్టిట్యూట్‌వారు కృష్ణాజిల్లా బంటుమిల్లి బ్లాకులో 5000 ఎకరాలలో ఇందుకు సంబంధించిన ప్రణాళికలను అమలు పరచుటకు ప్రయోగం చేయుటకు నిర్ణయించారు. ఇందుకు అయ్యే ఖర్చు సుమారు లక్షరూపాయలు. పైబడిమొత్తంలోనూ ఈ సంస్థవారే భరిస్తారని, హార్టికల్చరు ద్వారా మందులన్నీ ఉచితంగా అయ్యేలా చూస్తారు. ఎకానికి సుమారు రు 20 లు అయారైతులు భరించుతారని, తెలుస్తున్నది. ఈ కార్యక్రమ ప్రారంభానికి వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ విశ్వనాథరెడ్డి వస్తారని కృష్ణాజిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీ అప్పల నరస్యు నిన్న ఇక్కడ పత్రికావిలేకరులతో చెప్పారు.

కంకిపాడు నియోజకవర్గం ఉప ఎన్నిక

శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ పోటీ

విజయవాడ, జనవరి 16: రాష్ట్రశాసన సభకు కంకిపాడు నియోజకవర్గంనుండి జరుగనున్న ఉప ఎన్నికలో–ఒక అభ్యర్థిని పోటీకి నిలబెట్టేందుకు రాష్ట్ర రిపబ్లికన్‌పార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీల ప్రతినిధుల సమావేశం నిన్న నిర్ణయించింది. రాష్ట్ర రిపబ్లికన్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ్‌ను తమ అభ్యర్థిగా ఈసమావేశం ఎన్నిక చేసింది.

ప్రొద్దుటూరు బ్యాంకులో రు 10800 గల్లంతు

ప్రొద్దుటూరు, జనవరి 16: స్థానిక కెనరా ఇండస్ట్రియల్ అండ్ సిండికేట్ బ్యాంకులో రు 10800 ల మొత్తము గల్లంతైనది. ఈ విషయమై బ్యాంకు మేనేజరు శ్రీ కాపత్ ఈనెల 13 న 2 వ టౌనుపోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ నరసింహులు దర్యాప్తుజరుపుతున్నారు. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. (స్వ. వి.)

శ్రీ త్యాగరాజ ఉత్సవాలు

గుడివాడలో

గుడివాడ, జనవరి 9: శ్రీ రామలింగ సభ అధ్యక్షుడు శ్రీ త్యాగరాజస్వామివారి 117 వ ఉత్సవములు ఈనెల 4 వ తేదీ శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో ప్రారంభించబడినవి. ఉదయం పూజా అనంతరం సర్వరియ దా. యం. గురుజాడగారి స్మారకసభ స్థానిక సబ్ రిజిస్ట్రారు జడ్జి శ్రీ కె. భూషణరావు అధ్యక్షతను జరిగింది. ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ కార్యదర్శి శ్రీ వడల నూర్యనారాయణ సభను ప్రారంభించుతూ సంగీతమనేది పుట్టుపూర్వోత్తరాలు, ఈ సభలయొక్క విశిష్టతను గురించి మాట్లాడారు. తరువాత సంగీతజ్ఞుడు డా. యం. గురజాడను గురించి మాట్లాడుచూ, ఆయన బహుజన ప్రియుడని, ఆయన స్థాపించిన హోమియోపతి కాలేజి, ఆయనను నిత్యం జ్ఞాపకంచేసే శాశ్వత చిహ్నమని, అన్నారు. త్యాగరాయ ఉత్సవములో శ్రీమతి కోకా సత్యనారి, టి. ఆర్. సుబ్రహ్మణ్యం, శ్రీరంగం గోపాలరత్నం, హోటేటి వెంకటేశ్వరుడు మొదలగువారు పాల్గొన్నారు. (స్వ. వి.)

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, జనవరి 11: "ఇక్కడ త్యాగరాజ మహోత్సవాలు" శ్రీ సిద్ధిబుద్ధి సమేత శ్రీ వినాయకస్వామివారి ఆలయం పక్క ప్రత్యేకంగా నిర్మించిన పందిరిలో యీనెల 4 వ తేదీనుంచి 8 వరకు జరిగినవి. మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఈని ఆంజనేయులు పందిరి, కె. టి. రోడు, మెయిన్ రోడు మొదలైనవాటి ఆయిన ఖర్చు భరించారు. శ్రీ చక్కా లక్ష్మీరావు దంపతులచే "శ్రీ త్యాగరాజస్వామివారి పూజా మహోత్సవములు" జరిపించబడినవి. ప్రతిరోజు గానసభలు హరికథా కాలక్షేపములు జరిగినవి. శ్రీయుతులు చిట్టాంధ్రాంజనేయులు, యం. రాజేశ్వరరావు, శ్రీమతి యస్. రాజకుమారి దేవరి, నట్నాల మల్లేశ్వరరావు భాగవతార్లు పాల్గొన్నారు. శ్రీ వేదుమాలి కృష్ణమూర్తి ఆంధ్రప్రదేశ్ ప్రముఖ సంగీత కళాశాల (ప్రిన్సిపాల్) కుమారి వి. వి. కనకదుర్గ (ఆకాశవాణి–విజయవాడ) పాటకచేరీలు, శ్రీ వి. వి. యస్. కృష్ణారావు గాత్రకచేరీ జరిగినవి. ఈ సందర్భంలో శ్రీ వేదుమాలి కృష్ణమూర్తిగారికి సన్మానం జరిగినది. సన్మానసభకు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ప్రధాన కార్యదర్శి శ్రీ పసల సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ సభకు వాలు శ్రీయుతులు నాడాలి సుబ్బయ్య, పెద్దపాటి కృష్ణమూర్తి (భాగవతార్) విచ్చేసి వహించారు. (స్వ. వి.)

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. Sri Ramulu. Phone: Madras: 22244 & 21747; Hyderabad: 42703.



పనామాకాలువ మండలంలో ఇటీవల అమెరికా సైనికదళాలకు, పనామా ప్రజలకు కొట్లాటలు జరిగాయి. ఈ కొట్లాటలలో 21 మంది మరణించారు; పందిలాది జనం క్షతగాత్రులయ్యారు. పనామా విద్యార్థులు ప్రెసిడెంట్ కెనెడీ ఎస్టేట్‌లో కార్లను బోల్తాకొట్టించి నిప్పుపెట్టారు. ఆ కార్లను చిత్రంలో చూడవచ్చు.

రాజధాని వార్తలు

భిక్షుకగృహాల నిర్వహణ

ముసాయిదా నిబంధనలు

హైదరాబాద్, జనవరి 14: మునిసిపల్ కార్పొరేషన్‌చే భిక్షుక గృహాల స్థాపన, నిర్వహణలకు సంబంధించిన ముసాయిదా నిబంధనలను ప్రభుత్వమువారు ప్రకటించి అభ్యంతరాలు, సూచనలు పంపుటకు ఫిబ్రవరి 9 వరకు వ్యవధి ఇచ్చారు.

భిక్షుకులన్నవి పైనుండిన నిర్వహణ నమూనా నుండుగా సాగేనియమము మేయుట అభ్యంతరంగా ఒక పాలకసంఘం వుంటుంది. ప్రతి సంస్థకు ఒక సూపరింటెండెంటు వుంటారు. భిక్షుక గృహాలలో వుండేవారు పాటించవలసిన విధి నిషేధాలనుకూడా నిబంధనలలో చేర్చారు.

బాలల్లో కళాభిరుచి

ఉపాధ్యాయులకు మంత్రి అప్పారావు సలహా

హైదరాబాద్, జనవరి 15: అధ్యాపకులు బాలల్లో వారివారి వయస్సునుబట్టి పుస్తక ఉపాహారము గ్రహించగలిగితే దీ వ్య భావాలను వ్యక్తము చేయగల్గిన కళ ప్రయోజనకరముగా వుండగలదని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు నేడు ఇక్కడ అన్నారు.

ఇవాళ ఉదయం, మంత్రి అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములో ఆంధ్రప్రదేశ్ శిశు సంక్షేమమండలి ఆలిటికళా అకాడమీ, ప్రదర్శనసంఘం కలిసి ఏర్పాటుచేసిన బాలల కళా ప్రదర్శనమును ప్రారంభించారు.

"సమకాలీన కళకంటె సాంప్రదాయమైనకళ నాకు నచ్చుతుంది. బాలలకు స్వేచ్ఛ ఇస్తే వారిలో దైవశక్తి పెంపొంది, మానవతలో ఐకమత్యమునకు భద్రత ఏర్పడుతుంది." అని శ్రీ అప్పారావు అన్నారు. బాలల అభిరుచినిబట్టి కళలను బోధించటం సందిగా అధ్యాపకులకు మంత్రి సలహాఇచ్చారు.

బాలభవన్ డైరెక్టర్ డాక్టర్ సహ ప్రబుద్ధ ప్రదర్శనము అర్థాన్యాసను వివరించారు. ఈ ప్రదర్శనము అమెరికాఇచ్చిన గొప్ప విద్యాధనమని చెప్పారు.

విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ యల్. యన్. గుప్తా అతిథులకు స్వాగతమిచ్చారు. శిశు సంక్షేమమండలి కార్యదర్శి శ్రీ అంజనేయులు సందర్శనచేశారు. జనవరి 22 వరకు ఈ ప్రదర్శనము వుంటుంది.

ఖులీకుతుబ్‌షా దినోత్సవం

డా॥ బూర్గుల రామకృష్ణారావు సలహా

హైదరాబాద్, జనవరి 14: గతమును విస్మరించకూడదని, పాతచిత్రను, సాంప్రదాయంగా వస్తున్న సంస్కృతిని దృష్టిలో వుంచుకోవాలని ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

డాక్టర్ రావు శనివారంనాడు సాయంత్రము గోల్కొండలో ఖులీకుతుబ్‌షా గోరీ వద్ద కుతుబ్‌షా దినోత్సవాలను ప్రారంభించారు.

"ఎందుకు రోజురోజుకు మారుతోంది. శాస్త్రము సాంకేతిక విజ్ఞానము అభివృద్ధి చెందుతున్నాయి. మానవుడు అంతరిక్షములోకి వెళ్లి చంద్రుడిని అందుకోవాలని యత్నిస్తున్నాడు. జీవితము పరిపూర్ణంగా వుండాలంటే ప్రాచీన ప్రతిభ సాంప్రదాయము సంస్కృతి వలన నత్యోన్నతము చారాపుంది.

ఖులీకుతుబ్‌షా హైదరాబాద్ నగరసంస్థాపకుడు. స్వంత 'దివాన్'వున్న ప్రథమ ఉర్దూ కవిఆయన. ప్రస్తుతపు ఆంధ్రప్రదేశ్ అంటే అయన రాజ్యముచేశారు. ఆయనను స్మరించడము సహజముగా, సక్రమంగావుంది. మహానాడికి పీఠికరణీయులకు పెట్టింది పేరు. హైదరాబాద్‌ను పంచభాషలకు కూడరిచేసి అయిదుభాషల అభివృద్ధికి సమాన అవకాశాలు కల్పించారు. హైదరాబాద్‌లో నిలబెట్టవలసిన లక్షణాలు అనేకమువున్నాయి. హైదరాబాద్‌ను ఐకమత్యమునకు పాథమముగా చేసి ఖులీకుతుబ్‌షా పేరు మరుగువడకుండా చూడవలసిందిగా కోరుతున్నాను.

ప్రొఫెసర్ మహేంద్రరాజ్ సాగ్నాల్ స్వాగతోపన్యాసములో ఇది 352 వ వర్ధంతియనీ, ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతరువాత 1958నుండి ఈ వుత్సవాలు జరుగుతున్నాయని చెప్పారు.

ఉత్సవాలు విజయవంతము కాగోరుతూ డా. గోపాలరెడ్డి, డా. లాలాచంద్, డా. సుమతి కుమార్ ఘటర్జీ సందేశాలు పంపారు.

ద్వితీయశ్రేణికి కనీస మార్కుల నిర్ణయం

ఉస్మానియా ఉపాధ్యక్షుని వద్దకు రాయబారం

హైదరాబాద్, జనవరి 12: ద్వితీయ శ్రేణి ఇవ్వడానికి 50 కనీస మార్కులుగా ఉస్మానియా విశ్వ విద్యాలయం చేసిన నిర్ణయంపై పోస్టు గ్రాడ్యుయేట్లు త్వరలో ఉపాధ్యక్షుని వద్దకు రాయబారం వెళ్లదలచారు.

ఇటీవల పోస్టు గ్రాడ్యుయేట్లు డాక్టరు మేల్కొటే అధ్యక్షతను సమావేశమై ఉస్మానియా విశ్వ విద్యాలయంలో మార్కుల పద్ధతిని చర్చించారు. ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయాలలో ద్వితీయ శ్రేణికనీస మార్కులు 45గా ఉండగా ఉస్మానియాలో 50 కనీస మార్కులుగా నిర్ణయించారు. ఇందువలన ఉస్మానియా లో 45 మార్కులు, 49 మధ్య మార్కులు వచ్చిన వారు తృతీయ శ్రేణిలో ఉండవలసి వస్తున్నది.

మాస్కోకు కాస్త్రో ఆకస్మిక ఆగమనం

ప్రపంచ సమస్యలపై కృశ్చేవ్‌తో చర్చలు

మాస్కో, జనవరి 15: క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్త్రో ఆకస్మికంగా మొన్న నిక్కడికి వచ్చారు.

శ్రీ కృశ్చేవ్ అమెరికాలోనే ఆయన వచ్చినప్పటికీ, ఆయన రాకగురించి అప్రతిహతంగా మాత్రమే వెల్లడించారు. విమానాశ్రయంలో శ్రీ కృశ్చేవ్ ప్రభృతులు శ్రీకాస్త్రోకు పాదరక్షమైన స్వాగతం చెప్పారు.

దరిమిలాను శ్రీ కృశ్చేవ్, శ్రీకాస్త్రో క్రెమ్లిన్‌లో సమావేశమై చర్చలు సాగించారు. పరిదువురూ ఆస్థాన చైనావిరోధం సహా వివిధ వసంచ సమస్యలను చర్చించులారని పరిశీలకులు భావిస్తున్నారు.

గత వసంతకాలంలోనే శ్రీ కాస్త్రో 5 వారాలపాటు ఈ దేశంలో పుండివెళ్ళారు.

చిత్రమందిరంలో అగ్నిప్రమాదం

పికడిల్లీలో అపారనష్టం

లండన్, జన 11: పికడిల్లీలోని చిత్రమందిరంలో ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించి 250000 పౌండ్ల విలువచేసే ప్రఖ్యాత తైలచిత్రాలు నాశనమై పోయినాయి.

ఈ సంఘటన నిన్న జరిగింది. ఈ ప్రమాదంలో దీనికి సమీపంలోవున్న దుకాణాల కిటికీలుగూడా నాశనమై పోయినాయి.

ఈ అగ్నిప్రమాదం ఎట్లా జరిగిందో దర్యాప్తు చేయబడుతున్నది.

ఇప్పుడు ఈ ప్రమాదంలో దాదాపు నాశనమై పోయిన చిత్రాలలో వాన్‌డైక్, బోషేలు చేసిన తైలచిత్రాలుగూడా ఉన్నాయి.

పంచాయతీరాజ్ నిర్వహణలో లోపాలు

ముఖ్యమంత్రి ఒప్పుకోలు: శ్రీ లాల్ బహదూర్ సలహా

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జనవరి 15: పంచాయతీరాజ్ నిర్వహణలో అనధికారులకు ప్రాముఖ్యతను అధికారులు ఇవ్వాలనీ, అధికారుల పైనుండిన కార్యక్రమాలలో అనధికారులు ఏమాత్రం జోక్యం కల్పించుకోకుండా పనిచేసే ఏర్పాటు జరగాలనీ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

సంపూర్ణంగా అధికార వికేంద్రీకరణకు తగు విధానాలు రూపొందించవలసిన అవసరత ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

గత ఆదివారంనాడు ఇక్కడ జిల్లా పరిషత్ నూతన భవనములకు ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా మాట్లాడుతూ, మాజీ జేడియాంగ మంత్రి శ్రీలాల్ బహదూర్‌శాస్త్రి లాంటి వారు అన్నారు:

"పంచాయతీ రాజ్య వ్యవస్థలో అధికారులకు, అనధికారులకు ఇంకా అట్టే సామరస్యం కుదరలేదు. అధికారులు తమ ప్రాముఖ్యాన్ని డబ్బా కొట్టుకోవడం జరుగుతోంది. ఈ అలవాటు మంచిదికాదు. పంచాయతీరాజ్ సుస్థిరత్వం అధికార వికేంద్రీకరణ. అయితే ఇంకా అధికార, అనధికారుల మధ్య ఒకరిని ఒకరు నమ్మే వాతావరణం ఏర్పడలేదు. పరిపాలనా విధానంలో మంచి మాట వచ్చినా, చెడ్డ మాట వచ్చినా అధికారులవే. అధికారులు అనధికారులు సామరస్యంతో పెలగాలి.

పంచాయతీ వ్యవస్థలో రాజకీయ వివాదాలకు తావు ఇవ్వరాదు. చారా తుస్సాయిలో ఏ మూలనోవున్న రైతుకు కూడా వీటిని సరళతర చేసి ఆహారోత్పత్తిని పెంపొందించాలి."

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మాట్లాడుతూ, శ్రీ శాస్త్రిగారి సలహాలను శిరసావహించి, అమలులో పెట్టే ప్రయత్నములు చేస్తామన్నారు. పంచాయతీ రాజ్య సత్వరాభివృద్ధికి అధికార వికేంద్రీకరణ జరగాలంటూ, ఢిల్లీలో ఈ వికేంద్రీకరణ కించిత్ జరిగితే ప్రజాస్వీకం బాగు పడుతుందన్నారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగములో ఇంకా ఇలా అన్నారు: అధికార వికేంద్రీకరణకు తమధ్యనే పంచాయతీ రాజ్ చట్టాన్ని మార్చాము. నిర్వహణలో లోపాలున్నాయి. లోపాలను మెల్లి మెల్లిగా దిద్దుకో గల్గుతాము.

అధికారులకు, అనధికారులకు సామరస్యము పెంపొందించుట కొరకు ఆరితేరిన ఆఫీసర్లను జిల్లాల అధికారులుగా వేయటం జరిగినది. ఈ విధానములో అధికారులు త్యాగము చేస్తున్నారు. రివెన్యూ బోర్డు అంతస్థులో ఉండవలసిన శ్రీ విద్యాసాగర్‌ను ప్రభుత్వము జిల్లా కలెక్టరుగా నియోగించింది."

సభకు అధ్యక్షత వహించిన ఆరి కమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, శ్రీ శాస్త్రిని శ్లాఘించారు. శ్రీ సంజీవరెడ్డి అధ్వర్యమున ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కృషిని వివరించి, విశాఖ జిల్లా పురోభివృద్ధి బాగా జరుగుతున్న దన్నారు.

సభకు రాష్ట్ర పరిశ్రమల మంత్రి డా. లక్ష్మీ నరసయ్య కూడా హాజరయ్యారు.

సభ ప్రారంభంలో జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ రాజా సాగి సీతారామరాజు శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రికి, రాష్ట్ర మంత్రుల స్వాగతం చెబుతూ, విశాఖ జిల్లాలో పరిషత్ అధ్వర్యమున జరిగిన పురోభివృద్ధిని మంత్రి మండలి, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అన్ని విధాల ప్రోత్సహించ దన్నారు. మైనరు ఇరిగేషన్ పనులను పునరుద్ధరించడంలోనూ, పంటలను అభివృద్ధి పరచటంలోనూ విశాఖ జిల్లా ప్రత్యేక స్థానం వహించిందన్నారు.

జిల్లా సరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ కంచర్ల శ్రీ రామమూర్తి (ఎం. ఎల్. ఏ.) జిల్లా పరిషత్ తరఫున నివేదికను చదువుతూ, జిల్లా అభివృద్ధిలో గుంటూరు ప్రాంతం ముఖ్య ప్రదేశమనీ, జిల్లాలో కేవలము మైనరు ఇరిగేషన్ కార్యక్రమాన్ని అమలు జరుపుటకు రు. 83 లక్షలు కావాలన్నారు. 4 వ ప్రణాళిక కాలంలో నిర్మించే మన్యం ప్రాజెక్టుని విశాఖపట్నంలో నెలకొల్పుటకు స్థిర ప్రయత్నం చేయాలనీ, పారిశ్రామికంగా జిల్లా పురోభివృద్ధికి ప్రభుత్వ సహకారం అవసరమనీ అన్నారు.

ఫాజా—మద్రాసులో
19-1-64 ఆదివారం ఉ॥ 10 గం.కు
'అభిమానం' (తెలుగు)
ఏ. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి.
(జాక్సన్ రోడ్‌లో మొదటిసారి ప్రదర్శన)

రమ్యమైన 2 వ వారం
అందరాలితో అలమటిస్తున్న వేలుకు వెలుగు బాటను చూపింది
శాంతిగా సావిత్రి
బాబూ మూవీస్ వారి 'మంచి మనసులు' (కొత్త ప్రింటు)
నటీనటులు: * నాగేశ్వరరావు, * సావిత్రి, * జానకి, * గుమ్మడి, * ఎస్. వి. రంగారావు, * సూర్యకాంతం, * రమణారెడ్డి, * వాసంతి
డైరెక్షన్: ఆదుర్తి సుబ్బారావు
శ్రీ లక్ష్మీ ఫిలిమ్స్, 7, ప్రిన్సెస్ జోసఫ్ వీధి, మద్రాసు-1. ఫోన్: 24675.